


19 వ వసంతంలోకి ...

సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

మంగళవారం 13 జనవరి 2026 పేజీలు 17


## విజయవంతంగా సంక్షేమ పథకాలు

### మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

- మల్కాజిగిరి నియోజకవర్గంలో గృహ జ్యోతి పథకం లబ్ధిదారులు లక్షా కుటుంబాలు
- లబ్ధిదారులకు నూతన సంవత్సరం, సంక్రాంతి గ్రీటింగ్స్ అందజేసిన కాంగ్రెస్ నాయకులు
- సంక్షేమ పథకాలే కాంగ్రెస్ విజయానికి నాంది: పోతుల వినోద్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పథకాల రూపం లో అమలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు తెలిపా రు. తెలంగాణ రాష్ట్రంలో విజయవంతంగా సంక్షేమ పథకాలు అమలు అవుతు న్నాయని మిగతా 3లో

## పీ.ఆర్.నగర్‌లో స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా విగ్రహావిష్కరణ

### కార్యక్రమంలో పాల్గొన్న మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలను పురస్కరించుకుని మోతి నగర్ పరిధిలోని పీ.ఆర్.నగర్‌లో కాలనీ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్వామి వివేకానంద, భగత్ సింగ్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరై స్వామి వివేకానంద విగ్రహాన్ని తన చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, స్వామి వివేకానంద ఆలోచనలు, ఆదర్శాలు యువతకు శాశ్వత స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొంటూ ఘన నివాళులు అర్పించారు. అదేవిధంగా కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కార్యక్రమంలో పాల్గొని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## ఘనంగా పీజేఆర్ జయంతి వేడుకలు

### కార్మికుల పక్షపాతి పీజేఆర్ – నవీన్ యాదవ్



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. ప్రజా నాయకులు దివంగత నేత పీ.జనార్ధన్ రెడ్డి 78వ జయంతి రోజును పురస్కరించుకొని కాంగ్రేస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి, కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి బండపల్లి భావాని శంకర్ ఆద్వర్యంలో సోమవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఎస్పీఆర్‌హిల్స్ పీజేఆర్ దేవాలయం వద్ద జరిగిన జయంతి సంబురాల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం శాసనస భ్యులు వల్లాల నవీన్ యాదవ్, రాష్ట్ర బీసీ కమీషన్ చైర్మెన్ నిరంజన్ ముఖ్యఅతిధిలుగా పాల్గొని పీజేఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం కేక్ కట్ చేసి వక్కరికి ఒక్కరు తినిపిం చుకుంటు పీజేఆర్ అమర్‌రహే అంటు నినాదాలు చేశారు. ఈ సంద ర్భంగా నవీన్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిని చాటి చెప్తు ఇక్కడి ప్రజల సమస్యలపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ముం దుగా గొంతెత్తిన నాయకుడు పీజేఆర్ అని గుర్తు చేశారు. కార్మికులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటు వారిలోఆత్మస్థైర్యాన్ని నింపిన నాయకుడు పీజేఆర్ అని కొనియాడారు. నిరంజన్ మాట్లాడుతూ ఎంతో కాలంగా పీజేఆర్‌తో నాకు ఉన్న పరిచయం కారణంగా ఎన్నో తీపి గుర్తులు ఉన్నాయి. ఆయనలో ఉన్న పోరాట పటిమ ఎందరో కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపిన సంఘటనలు నేను ఎప్పటికి మరచిపోలేను. పీజేఆర్ మరణం కాంగ్రేస్ పార్టీకి ముఖ్యంగా నాకు తీరని లోటుగా నిలిచి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పీజేఆర్‌పై ఉన్న గురు భక్తిని చాటిచెప్తు ఆయనకు గుడి కట్టిన వేముల యాదయ్య అభినందనీయుడు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు లీడర్ నర్సింహా, వేముల వెంకటేష్ , గ్యార నాగరాజు, అరుణ్ గౌడ్, శివ, మలాకి, మార్టిన్, దేవేందర్, సువర్ణమ్మ, మేగన పద్మ, సాయి సూరజ్, యాదయ్య, బెనహర్ తదితరులు పాల్గొన్నారు.


ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు 2026

నూతన సంవత్సర మరియు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

విద్యార్థులరా మేల్కొనండి

మార్షల్ ఆర్ట్స్ మనకు ఆత్మరక్షణ గా నిలువడంతో పాటు మంచి భవిష్యత్తుకు బాటలు వేస్తుంది



International Jeet Kune Do
Martial arts Gold Medalist,
Professional Yoga &
Gymnastics, Skating Trainer



Eppa Ravinder
Gurucharan Yoga Kendra Founder

సూర్య దినపత్రికకు 19 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# ఆశా వర్కర్ల సేవలు వెలకట్టలేనివి : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ఆశా వర్కర్ల సేవలు వెలకట్టలేనివి అని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.సోమవారం డివిజన్ పరిధిలోని ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో ఆశా వర్కర్లకు యూనిఫామ్ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ ఉమా దీపిక, డాక్టర్ అవీస్ అహ్మద్ గార్లతో కలిసి ఆశా కార్యకర్తలకు యూనిఫామ్ చీరలను పంపిణీ చేశారు.కార్పొరేటర్ మాట్లాడుతూ, ఆశా కార్యకర్తలు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను ఉన్నత స్థాయిలో నిలుపుటకు తమ వంతు కృషి అందించాలని సూచించారు. ముఖ్యంగా కరోనా మహమ్మారి సమయంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి ఇంటింటికి తిరుగుతూ కోవిడ్ బాధితులకు కిట్లు అందించడం, ప్రజల ఆరోగ్య సమాచారాన్ని సేకరించడం వంటి సేవలు ప్రశంసనీయమని అన్నారు. ఆశా వర్కర్ల సేవలు నిజంగా వెలకట్టలేనివని పేర్కొంటూ వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, పద్మారావు, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, బస్వరాజ్,ముసలయ్య, మహేందర్ సింగ్, మహేష్ చారి, ముంతాజ్ బేగం, పిహెచ్సీ నర్స్ శ్యామల, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద 164 వ జయంతి సందర్భంగా నేషనల్ యూత్ డే వేడుకలు

## పాల్గొన్న బీజేపీ శేరిలింగంపల్లి ఇంచార్జి రవికుమార్ యాదవ్




చందానగర్,మేజర్ న్యూస్ : స్వామి వివేకానంద 164వ జయంతిని పురస్కరించుకుని నేషనల్ యూత్ డే వేడుకలు మదీనాగూడ మైత్రి నగర్ కమాన్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి బీజేపీ శేరిలింగంపల్లి ఇంఛార్జి రవికుమార్ యాదవ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత దేశ అభివృద్ధికి కీలక శక్తి అని, స్వామి వివేకానంద ఉపదేశాలు నేటి యువతకు మార్గదర్శకం అన్నారు. యువత లక్ష్యసాధనకు ఏకాగ్రతతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు నాగేశ్వర్ గౌడ్, మహేష్ యాదవ్, మాణిక్ రావు, అజిత్ సేనాధిపతి,కోటేశ్వరరావు ,మనోహర్, శ్రీధర్ గౌడ్, విష్ణు ,సత్యనారాయణ రాజు,రవి గౌడ్, రమణయ్య సురేష్, శ్రీనివాస్ యాదవ్ ,రాజేష్ గౌడ్, గణేష్ ముదిరాజ్, వర ప్రసాద్, వేణుగోపాల్ రెడ్డి, శివారెడ్డి , విజయేందర్ , పట్టాభిరామ్ శివరాజ్ ముదిరాజ్, వినోద్ యాదవ్ , పవన్, బాబు ముదిరాజ్ , రాము , మహేందర్ యాదవ్ ,ప్రసాద్, రాము యాదవ్ , నగేష్, రెడ్డమ్మ, సాయి,శ్రీనివాస్, నవీన్, రాజు , శ్రీను నాయక్, చందు తదితరులు పాల్గొన్నారు.

# డైరెక్టర్ ఆఫ్ హెల్త్‌ను కల్సిన మెడికల్ అండ్ హెల్త్ జేఏసి డిస్లోకేటెడ్ 317 జి.వో. బాధితులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గత ఏడాది 317 జి.వో. బాధితులకోసం రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన తాత్కలిక బదిలీలు/డిప్యూటేషన్‌కోసం జి.వో. 190 ను తీసుకురావడం జరిగిందని,అందుకుగాను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ,317 జి.వో. కమిటీ ఛైర్మన్ దామోదర్ రాజనర్సింహా,సభ్యులు దుద్దీళ్ళ శ్రీధర్‌బాబు,పొన్నం ప్రభాకర్‌లకు,అధికారులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ,317 జి.వో. మెడికల్ అండ్ హెల్త్ డిస్లోకేటెడ్ విక్టిమ్స్ రాష్ట్ర అధ్యక్షులు రాపోలు శేఖర్, ప్రధాన కార్యదర్శి రాథోడ్ కిరణ్‌కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.హరి శంకర్,ఆర్గనైజింగ్ సెక్రెటరి గుజ్జుల సోమేశ్వర్,అజయ్‌కుమార్,డి. అరుణతోపాటు వందలాది మంది బాధిత కుటుంబాలు హైదరాబాద్ కోఠిలోని డైరెక్టర్ ఆఫ్ హెల్ కార్యాలయాన్ని సోమవారం ముట్టడించారు. ఈ సందర్భంగా 317 జీ.వో. బాధితులకోసం జి.ఓ. 190 ద్వారా బదిలీలు/డిప్యూటేషన్స్ త్వరగా ఇవ్వాలని,పడుతున్న ఇబ్బందులను ,జాప్యాన్ని ఇప్పటికే 50 మ ందికిపైగా ఉద్యోగులు చనిపోయారని,వారికి విన్నవించడం జరిగిందన్నారు. అందుకు డైరెక్టర్ ఆఫ్ హెల్త్ స్పందిస్తూ అతి త్వరగా న్యాయం చేస్తామని,190 జి.వో.



డాటాను రెండు రోజుల్లో సిద్ధంచేసి, ప్రభుత్వానికి పంపిస్తానని,సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా బాధితులు ప్రత్యేకంగా ఎన్.హెచ్.ఎం.కు సంబంధించిన అడిషనల్ డైరెక్టర్‌నికూడా కల్సి సమస్యలు వివరించడం జరిగిందన్నారు.

# ఘనంగా మస్తాన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు



అల్లాపూర్, మేజర్‌న్యూస్: కూకట్‌పల్లి నియోజకవర్గం, గాయత్రీగనర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వి-టీమ్ ప్రెసిడెంట్ దేవరింటి మస్తాన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం ఈ కార్యక్రమానికి హాజరై మస్తాన్‌రెడ్డితో కేక్‌కట్ చేయించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. మస్తాన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జీహెచ్‌ఎంసి సిబ్బందికి బండి రమేష్ చేతుల మీదుగా కొత్త దుస్తులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో బిబ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, కూకట్‌పల్లి మాజీ అధ్యక్షుడు శేరి సతీష్‌రెడ్డి, సీనియర్ నాయకులు రాఘవేందర్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు సునీల్ యాదవ్, కూకట్‌పల్లి యూత్ అధ్యక్షుడు సలీం, విఠల్‌రెడ్డి, మొయినుద్దీన్, నరసింహా యాదవ్, జమీల్, కనకయ్య ముదిరాజ్, సుంకన్న, మొయిజ్, జాకిర్, వి-టీమ్ రవీందర్ ముదిరాజ్, రాజారెడ్డి, సుధాకర్, ఆదినారాయణ, సతీష్‌రెడ్డి, పవన్ కుమార్, బొంత రవి, అనిల్, రమేష్ చారి, శర్మ, ఉపేందర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గాయత్రీనగర్ ప్రజలు పాల్గొన్నారు.



# పీజేఆర్ పేదల పెన్నిధి : రవిశేఖర్‌రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : పీజేఆర్ పేదల పెన్నిధి అని బస్తీ ప్రజల గెండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నికార్సైన తెలంగాణ బిడ్డ అని మీ మాటా.. మీ బాట మాకు ఆదర్శం అని ఏఐసిసి కో-ఆర్డినేటర్ డాక్టర్ పివి రవిశేఖర్‌రెడ్డి అన్నారు. స్వర్గీయ పిజెఆర్ జయంతిని పురస్కరించుకుని వెంగళరావు నగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రవిశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఏర్పాటు చేసిన చిత్రపటానికి కొబ్బరికాయ కొట్టి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి ప్రసంగించారు. పీజేఆర్ కార్మిక నాయకుడు, పేదల పెన్నిధి, తెలంగాణ ఉద్యమకారుడని, బస్తీ ప్రజలే కాక అన్ని వర్గాల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ప్రజానాయకుడుగా అభివర్ణించారు. కార్యక్రమంలో సుప్రింకోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయవాది అన్వర్ ఖాన్, లక్ష్మికాంతరావు, అశోక్, ప్రదీప్ కుమార్, నాగరాజు, భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కూన శ్రీశైలం గౌడ్‌ను కలిసిన కుత్బుల్లాపూర్ టీయూడబ్ల్యూజే హెచ్--143 నూతన కార్యవర్గం



కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్: కుత్బుల్లాపూర్ టీయూడబ్ల్యూజే హెచ్--143 నూతన కమిటీ సభ్యులు గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ను షాపూర్ నగర్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను కూన శ్రీశైలం గౌడ్ అభినందిస్తూ, జర్నలిస్టులు సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజాసమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే బాధ్యతను మీడియా నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే హెచ్--143 రాష్ట్ర నాయకులు శివాజీ, సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు సుధీర్ మంకాల, కుత్బుల్లాపూర్ టీయూడబ్ల్యూజే హెచ్--143 నూతన కమిటీ గౌరవ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణరెడ్డి, అధ్యక్షులు సుగ్రీవుడు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి నాలేటి మాధవరెడ్డి, కోశాధికారి ఎర్రోళ్ల బాబు, ఉపాధ్యక్షులు బాన్సువాడ వెంకటేష్, జాయింట్ సెక్రటరీ ఎర్రం గుప్తా, కార్యవర్గ సభ్యులు పి.శివ, ఎన్.శివ, రవీందర్, ప్రసాద్ గుప్తా, కె.ప్రసాద్ తదితర జర్నలిస్టు పాల్గొన్నారు.

# కైట్ ఫెస్టివల్ మత సామరస్యానికి ప్రతీకగా నిలిచింది

## -రాష్ట్ర డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కైట్ ఫెస్టివల్ మతసామ రస్యానికి మారుపేరుగా నిలిచిందని రాష్ట్ర డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమ వారం సాయంత్రం నెక్లెస్ రోడ్డు సమీపంలోని ఐ మాక్స్ సర్కిల్‌వద్ద ఏమ్మెల్యే దానం నాగేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. మహిళలువేసే ముగ్గులు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై చక్కటి సందేశాన్ని ప్రజలకు అందించాయి. ముగ్గులద్వారా మహిళల ఆలోచనలతోపాటు విషయ పరిజ్ఞానం బయటికి వస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఏం.పి. బలరాం నాయక్,గ్రేటర్ మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## వివేకానంద నగర్, ఆల్విన్ కాలనీల్లో స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు

### విగ్రహాలకు పూలమాలలు వేసిన ముఖ్య అతిథి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : వివేకానంద నగర్ డివిజన్ ఆల్విన్ కాలనీ డివిజన్‌లలో స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలను డాక్టర్ వంశీ రెడ్డి, శైలేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా బిజెపి నాయకులు డాక్టర్ నరేష్ హాజరైన కాలనీల్లో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద జీవితంలోని అనేక స్ఫూర్తిదాయక ఘటనలను గుర్తు చేస్తూ, ఆయన ఆశయాలు, ఆలోచనలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ తమ జీవితాన్ని మలుచుకోవాలని పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద జయంతిని జాతీయ యువజనోత్సవంగా జరుపుకుంటున్న ఈ శుభ సందర్భంలో అందరికీ జాతీయ యువజనోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో బీజేపీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి జోన్‌లో పారిశుద్ధ్య చర్యలపై సమీక్ష

## రహదారుల పరిశుభ్రతపై జోనల్ కమీషనర్ ఆదేశాలు





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ ఐఏఎస్ అధ్యక్షతన శానిటేషన్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రధాన రహదారుల తో పాటు కాలనీల్లోని అంతర్గత రహదారులు కూడా ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితుల నుంచి ముక్కున వేలేసుకునేంత శుభ్రంగా, అందంగా రహదారులను తీర్చిదిద్దాలని తెలిపారు. ఇందుకు క్షేత్రస్థాయిలో చేపట్టే పారిశుద్ధ్య చర్యలు అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఐటీ పరిశ్రమలకు కేంద్రంగా ఉన్న శేరిలింగంపల్లి జోన్‌లో రహదారుల నిర్వహణ కూడా అదే స్థాయిలో ఉండాలని, క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరు పరిశుభ్రతకు పునాది అవుతుందని అన్నారు. స్వీపింగ్ అనంతరం వెంటనే చెత్త కుప్పలను తొలగించాలని, ఫ్లైఓవర్ల పై మట్టి, ఇసుక మరియు ఇతర వ్యర్థాలు లేకుండా పూర్తిగా శుభ్రం చేయాలని ఆదేశించారు. డిప్యూటీ కమిషనర్ స్థాయి నుంచి కింది స్థాయి అధికారుల వరకు క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పనులను కఠినంగా పర్యవేక్షించాలని, లోటుపాట్లను సకాలంలో సరిదిద్దుకుంటూ పరిశుభ్రమైన పరిసరాలు నెలకొనేలా చూడాలని సూచించారు. అలాగే ప్రతి షాప్ కమర్షియల్ ఏరియాలోని దుకాణాల్లో తప్పనిసరిగా డస్ట్‌బిన్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇందుకు ఈ నెల 15వ తేదీ ఆఖరి గడువుగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. నిర్ణీత గడువులో డస్ట్‌బిన్ ఏర్పాటు చేయని దుకాణాలపై పెనాల్టీ విధించబడుతుందని, ఈ విషయాన్ని దుకాణదారులకు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు ప్రశాంతి,శశిరేఖ, సురేష్, కృష్ణ, ప్రదీప్‌తో పాటు అన్ని డీఈలు, ఎస్ డబ్ల్యు ఎం ఎస్, ఎస్ ఆర్ పి, ఎస్ ఎఫ్ ఏ లు రాంకీ సిబ్బంది పాల్గొన్నారు.

# పీజేఆర్‌కు అనిల్ కుమార్ యాదవ్ ఘన నివాళులు



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ :పీజేఆర్ పేరు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ప్రత్యేక పరిచయం అవసరం లేదని శేరిలింగంపల్లి నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. పీజేఆర్ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు వేల ఎకరాల భూములు అందించిన మహా నాయకుడిగా, మహానగరానికి తాగునీరు అందించి నగరానికి భగీరథుడిగా, కార్మిక వర్గానికి ఎనలేని సేవలు అందించిన కార్మిక దేవుడిగా పీజేఆర్ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సామెల్ కార్తీక్, కాంగ్రెస్ నాయకులు గఫూర్, ఆజాం, యువజన, విద్యార్థి విభాగాల నాయకులు శ్రీకాంత్, మహేందర్, లవ కుమార్, వినయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చందానగర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన డీసీపీ శ్రీనివాస్

చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ పోలీస్ స్టేషన్‌ని సోమవారం శేరిలింగంపల్లి డీసీపీ సీహెచ్ శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్ లో రికార్డులను పరిశీలించి, కేసుల నమోదు, కన్విక్షన్ పై అరా తీశారు. ఫిర్యాదులు చేసేందుకు వచ్చే వారి పట్ల మర్యాదగా ప్రవర్తించాలని సిబ్బందికి సూచించారు. పీఎస్ పరిధిలో పెట్రోలింగ్ గస్తీ పెంచాలని, అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. చైనా మాంజా అమ్మకాలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.




## మల్లెపూలకు గజమాలతో సత్కారం!!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : గ్లోబల్ ఫైన్ ఆర్ట్స్, యోగా ఎడ్యుకేషనల్ అకాడమీ ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో సంస్థ వ్యవస్థాపకుడు డా.మల్లెపూల వెంకటరమణ పుట్టినరోజు వేడుకలు జరిగాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని పలు కళాసేవారంగాల్లోనూ, వ్యక్తిగత ప్రతిభలోనూ గుర్తింపు తెచ్చుకుంటున్న వారిని గుర్తించి వారికి ఐకాన్ ఆఫ్ భారత్, గ్లోబల్ పీస్ అవార్డులు ప్రదానం చేసారు. ఈ సందర్భంగా పూర్వ కేంద్రమంత్రి డా.సముద్రాల వేణుగోపాలచారి ముఖ్యఅతిథిగా హాజరై మల్లెపూల వెంకటరమణను ఘనంగా సత్కరించి అభినందించారు. సేవలోనూ, కళారంగంలోనూ ప్రతిభ చూపుతున్నవారిని గుర్తించి అవార్డులు ఇస్తున్న మల్లెపూలను ప్రశంసించారు. కళాకారులు, అభిమానులు మల్లెపూలను గజమాలతో సత్కరించారు.

## 'చైనా మాంజాలు ప్రాణాంతకం!'-బీవీఆర్ చారి



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :చైనా మాంజాలతో పతంగులు ఎగురవేస్తున్న చిన్నారుల గాయాలు పాలవుతున్నారనే వార్తలు పత్రికల్లో చూసి తెలంగాణ ఉద్యమకారుడు, చిత్రకారుడు, తెలంగాణ తల్లి(ఉద్యమ)రూపశిల్పి బైరోజు వెంకట రమణాచారి(బీవీఆర్ చారి) ఓ చిత్రాన్ని వేసి అందించారు. ఇలా...!! గాలిపటాలతో ప్రాణాలు గాలికి -పోవడాన్ని బీవీఆర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కంటి చూపు మెరుగు కోసం, ఏకాగ్రత కోసం మొదలైన గాలిపటాలు బాలల ప్రాణాలకు ముప్పుతేవడం బాధాకరమని చైనా మాంజాలు వాడవద్దని కోరారు!!

## విజయవంతంగా సంక్షేమ పథకాలు



**మొదటి పేజీ తరువాయి** :ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నార న్నారు. గృహలక్ష్మి పథకం ద్వారా మల్కాజిగిరి నియోజకవర్గంలో 1 లక్ష కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయన్నారు. డిప్యూటీ సీఎం, ఆర్థిక,విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క నుంచి వచ్చిన గ్రీటింగ్స్ పత్రాలను, మల్కాజి గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రా వు ఆదేశాలు మేరకు సోమవారం మౌలాలి 186 డివిజన్ హనుమాన్ నగర్ లో కాంగ్రెస్ నాయకులు గృహజ్యోతి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్ళి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రె స్ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభు త్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే రాబోయే గ్రేటర్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయానికి నాందికాబోతోందన్నారు. అర్హులై ఉండి నెలకు 200 యూనిట్ల లోపు విద్యుత్ ను వినియోగించిన పేద, మధ్య తరగతి ప్రజ లకు జీరో బిల్లు కింద ఉచితంగానే విద్యు త్ సరఫరా చేస్తుందన్నారు. ఇదే తరహాలో ఇప్పటికే మహాలక్ష్మి పథకం కింద మహిళ లకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కూడా కాంగ్రెస్ సర్కార్ కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నర సింహ ముదిరాజ్, మల్లేష్, శ్రీనివాస్, సెడ్రిక్ తదితరులు పాల్గొన్నారు

సూర్య
మంగళవారం
13 జనవరి 2026

# విజయవంతమైన అభిభావకుల మిలన్ సదస్సు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అగర్వాల్ సమాజ్ తెలంగాణ, ఆధ్వర్యంలో నడుస్తున్న తెలంగాణ మ్యారేజ్ డేటా కమిటీ సమాజంలో ఉన్న వివాహయోగ్య యువకులు, యువతుల బయోడేటాలను సేకరించాలనే ఉద్దేశంతో అభిభావకుల మిలన్ సదస్సు నిర్వహించింది. ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది అభిభావకులు పాల్గొన్నారు. దాదాపు 100 కొత్త బయోడేటాలు కమిటీకి అందాయి. ఈ సందర్భంగా అగర్వాల్ సమాజ్ తెలంగాణ మాజీ అధ్యక్షులు మణీష్ అగర్వాల్,అధ్యక్షులు అనిరుధ్ గుప్తా, ఉపాధ్యక్షులు రూపేశ్ అగర్వాల్, మానద మంత్రి వికాస్ కేశాన్, అచల్ గుప్తా లను సత్కరించారు.మాజీ అధ్యక్షులు మణీష్ అగర్వాల్ మాట్లాడుతూ సమాజంలో మ్యారేజ్ డేటా కమిటీ, బయోడేటాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ కమిటీకి అభినందనలు తెలిపారు. అధ్యక్షులు అనిరుధ్ గుప్తా మాట్లాడుతూ అగర్వాల్ సమాజ్ తెలంగాణలో ఉన్న ఏకైక మ్యారేజ్ డేటా కమిటీ అని తెలియజేశారు.మంత్రి వికాస్ కేశాన్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలను తరచుగా నిర్వహించాలని కమిటీని కోరారు. మ్యారేజ్ డేటా కమిటీ చైర్మన్ అజయ్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ గత 26 సంవత్సరాలుగా అగర్వాల్ సమాజం తెలంగాణలో ఇలాంటి కార్యక్రమం తొలిసారి నిర్వహించబడుతుందని తెలిపారు. కమిటీ కన్వీనర్ సతీష్ అగర్వాల్, వైస్ చైర్మన్ లక్ష్మీ నారాయణ స్నేహి, సునీల్ మిత్తల్, గోవింద్ రామ్ అగర్వాల్, అశోక్ జిందల్ లతో కలిసి ప్రతి అభిభావకుడితో వ్యక్తిగతంగా మాట్లాడి బయోడేటాలను సేకరించారు.

# రమ్య గ్రౌండ్‌లో ఘనంగా మాజీ మంత్రి జనార్ధన్‌రెడ్డి జయంతి వేడుకలు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మాజీ మంత్రి పి. జనార్దన్ రెడ్డి జయంతి సందర్భంగా రమ్య గ్రౌండ్‌లో ఘనంగా బుక్క సముద్రం నాగిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి స్థానిక నాయకులు, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీజేఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ జనార్దన్ రెడ్డి సేవలను స్మరించడం తో పాటు, స్థానిక ప్రజల మధ్య నాయకత్వం, సమాజానికి చేసిన కృషి గుర్తుచేశారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసినందుకు అందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కామిని నరసింహారెడ్డి, కోటేశ్వరరావు, పోచిరెడ్డి, కొండారెడ్డి, ఖమ్మం విజయ భాస్కర్ రెడ్డి, ఆదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, అనిల్ రెడ్డి, తులసి రెడ్డి, రవి గాల్ రెడ్డి, జి.ఎల్.ఎన్. రెడ్డి, బాబు కోటేశ్వరరావు, అశోక్ రెడ్డి పాల్గొన్నారు.




# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత- ప్రధాన కార్యదర్శి ఎస్ వి ఎన్ శ్రీనివాసరావు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :జిహెచ్‌ఎంసి ఆధ్వర్యంలో 2 రోజులపాటు చేపట్టిన ప్లాస్టిక్ వ్యర్థాల కార్యక్రమాన్ని డాక్టర్స్ కాలనీ డివిజన్ లో సోమవారం డిసి శ్రీనివాసులు, డాక్టర్స్ కాలనీ ప్రధాన కార్యదర్శి వి ఎస్ ఎన్ శ్రీనివాస్ రావు, డి ఈ చందన, బుచ్చయ్య శానిటేషన్ సూపెర్వైషర్, శ్రీనివాస్ ఎస్ ఎఫ్ ఏ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని, అందులో భాగంగా జిహెచ్‌ఎంసి చేపడుతున్న కార్యక్రమానికి స్వచ్ఛందంగా అందరం పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాలనీ కార్యవర్గం ఉపాధ్యక్షులు వన్నాడీ శ్రీనివాస్, జనార్దన్, దయాకర్, అన్నారెడ్డి, బల్వాంతరావు, అనంతరెడ్డి నరేష్ రాజమౌళి, దశరథ రెడ్డి, సీనియర్ సిటిజెన్ సభ్యులు పాలుగోన్నారు.

# వివేకానంద జీవితం యువతకు మార్గదర్శకం: ఆకుల సతీష్

దుండిగల్ మేజర్ న్యూస్: స్వామి వివేకానంద జీవితం భారతదేశ యువతకు మార్గదర్శకమని ఆకుల సతీష్ పేర్కొన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ప్రగతి నగర్ మోర్ సూపర్ మార్కెట్ సర్కిల్‌లో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ, సనాతన హిందూ ధర్మం యొక్క విశాలతను, ఆధ్యాత్మిక విలువలను ప్రపంచానికి పరిచయం చేసిన మహానుభావుడు వివేకానందుడని అన్నారు. దేశాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషిస్తుందని, యువతలో ఉండాల్సిన క్రమశిక్షణ, నీతి, నిజాయితీ, దేశభక్తి వంటి విలువలను స్వామి వివేకానంద తన ఉపన్యాసాలు, రచనల ద్వారా బలంగా ప్రతిపాదించారని తెలిపారు. ఈ నేపథ్యంలో జనవరి 12ను దేశవ్యాప్తంగా యువజన దినోత్సవంగా జరుపుకోవడం యువతను సన్మార్గంలో నడిపించేందుకు ఇచ్చే గొప్ప ప్రేరణగా అభివర్ణించారు. అమెరికాలోని చికాగోలో నిర్వహించిన ప్రసిద్ధ ఉపన్యాసం ద్వారా భారతదేశం, హిందూ ధర్మం యొక్క గౌరవాన్ని ప్రపంచ పటంలో నిలిపిన ఘనత వివేకానందుడికే దక్కుతుందని అన్నారు. నేటి యువత తప్పుదారిలో పడకుండా ఉండాలంటే స్వామి వివేకానంద బోధనలను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.ప్రగతి నగర్ మోర్ సూపర్ మార్కెట్ సెంటర్‌లో స్వామి వివేకానంద విగ్రహాన్ని అతి త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు ఆకుల సతీష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, అరుణ్ రావు, ఎల్ల స్వామి, మురళి, కృష్ణ, పండు తదితరులు పాల్గొన్నారు.




# మూసాపేట పంచశీల స్కూల్‌లో జాతీయ యువజన దినోత్సవ వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, మూసాపేటలోని పంచశీల స్కూల్‌లో సోమవారం జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ బాబురావు హాజరై స్వామి వివేకానందకు నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తిదాయకుడని, ఆయన ఆలోచనలు నేటి విద్యార్థులకు మార్గదర్శకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పంచశీల శ్రీనివాస్, బీజేపీ నాయకులు ఐలయ్య యాదవ్, సుశీల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నాచారం హెచ్ఎంటి నగర్‌లో ఘనంగా వివేకానంద జయంతి

### - వివేకానంద బోధనలు యువతకు స్ఫూర్తి : గోపాల్ గౌడ్




ఉప్పల్, (సూర్య మేజర్ న్యూస్): నాచారం హెచ్ఎంటి నగర్ డివిజన్‌లో స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద బోధనలు నేటి యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాజి రెడ్డి, శ్రీనివాస్, సురేందర్, క్రాంతి కుమార్‌తో పాటు కాలనీ వాసులు లక్ష్మారెడ్డి, పద్మారెడ్డి, శ్రీధర్ విజయ్, సుభాష్, కిషన్, మంజులవాణి, అరుణ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎల్పీ నాయకులు పి జనార్దన్ రెడ్డి 78వ జన్మదిన వేడుకలు





హైదరాబాద్, మేజర్ న్యూస్: మాజీ సీఎల్పీ నాయకులు కీర్తిశేషులు.పి. జనార్దన్ రెడ్డి 78 వ జయంతిని పురస్కరించుకొని ఖైరతాబాద్ చౌరస్తాలో గల పి. జె.ఆర్ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు రాజ్ ఠాకూర్, నవీన్ యాదవ్, విజయ రెడ్డి నివాళులర్పించడం జరిగింది, కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల తో పాటు పి. జె.ఆర్ అభిమానులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరా నగర్‌లో పీజేఆర్ 78వ జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి పతంగులు పంపిణీ




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; మాజీ సీఎల్పీ నాయకులు కీర్తిశేషులు.పి. జనార్దన్ రెడ్డి 78 వ జయంతిని పురస్కరించుకొని ఖైరతాబాద్ నియోజకవర్గంలోని జూబ్లీహిల్స్ డివిజన్ ఇందిరానగర్ రోడ్ నెంబర్ 2 లో పిజెఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పతంగుల ను పంపిణీ చేసి తదుపరి కేక్ కట్ చేసిన పీజేఆర్ కుమార్తె పి విజయ రెడ్డి . ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోహన్ యాదవ్ తో పాటు కాలనీవాసులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## యువత తలుచుకుంటే దేశాన్ని మార్చవచ్చని వారిలో

# ఆత్మస్థైర్యాన్ని పెంపొందించిన గొప్ప సంఘ సంస్కర్త స్వామి వివేకానంద

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : రంగారెడ్డి నగర్ డివిజన్ గాంధీ నగర్ లో స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ (జీడిమెట్ల), ఎన్టీఆర్ ట్రస్ట్ సంయుక్త సహకారంతో నిర్వహించిన స్వామి వివేకానంద 163 వ జయంతి కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వివేకానంద చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన 20వ రక్తదాన శిబిరంలో రక్తదాతలను ఎమ్మెల్యే గారు అభినందించి సర్టిఫికెట్లను, మెమంటోలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత తలుచుకుంటే దేశాన్ని మార్చవచ్చని వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించిన గొప్ప సంఘ సంస్కర్త స్వామి వివేకానంద అని, స్వామి వివేకానంద చూపిన మార్గంలో ప్రతీ ఒక్కరూ నడిచి దేశ ఐక్యత , సమగ్రతకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ వ్యవస్థాపకులు జల్దా లక్ష్మీనాథ్, సభ్యులు శ్రీనివాస్, తిమ్మయ్య, నవీన్, రాజిరెడ్డి, ఎల్లయ్య, సందీప్, ఆనంద్, రాజు, విజయ్, ఆంజనేయులు, కార్తీక్ గౌడ్, బాలు నేత, సతీష్ గట్టోజి, వరప్రసాద్, అల్లావుద్దీన్, సోను తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్స్ కాలనీలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : స్వామి వివేకానంద 163 జయంతి సందర్భంగా డాక్టర్స్ కాలనీ రోడ్ నెంబర్ వన్ లో ఉన్న ఆయన విగ్రహానికి ప్రధాన కార్యదర్శి వ క్క లంక శ్రీనివాసరావు పూలమాలవేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో కాలనీ వాసులు ఉపాధ్యక్షులు వన్నాడీ శ్రీనివాస్, జనార్దన్ రెడ్డి, దయాకర్, నరేష్, అనంత రెడ్డి, సీనియర్ సిటిజెన్ సభ్యులు ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్, రాజయ్యా, రాజమౌళి, అన్నారెడ్డి దశరద రెడ్డి, పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హస్తినాపురం డివిజన్ బిజెపి అధ్యక్షులు ఎరుకల మల్లేష్ గౌడ్ జన్మదిన వేడుకలు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : హస్తినాపురం డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఎరుకల మల్లేష్ గౌడ్ జన్మదిన వేడుకలను శ్రీరామ కాలనీ జంక్షన్ లో బిజెపి కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగా ఎల్బీనగర్ భారతీయ జనతా పార్టీ ఇన్చార్జి సామ రంగారెడ్డి , ఎల్బీనగర్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్ , హయత్ నగర్ కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి , నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ , స్టేట్ మరియు జిల్లా నాయకులు, ఎల్బీనగర్ నియోజకవర్గం వివిధ డివిజన్ అధ్యక్షులు, మహిళ నాయకురాలు వివిధ కాలనీ అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# టీఎస్ఐఐసి కాలనీలో ఘనంగా స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు

### ముఖ్య అతిథిగా పాల్గొన్న బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్

కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : సూరారం డివిజన్ పరిధిలోని టీఎస్ఐఐసి కాలనీలో ఉన్న చిల్డ్రన్స్ పార్క్‌లో స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, “బలమే జీవనం, బలహీనతే మరణం” అనే స్ఫూర్తిదాయక వాక్యాలతో దేశ యువతకు మార్గదర్శనం చేసిన గొప్ప సంఘ సంస్కర్త స్వామి వివేకానంద అని కొనియాడారు. ఆయన బోధనలు, ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకుని యువత సమాజాభివృద్ధికి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, సీనియర్ సిటిజన్స్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నాగేశ్వర్ రావు, టీఎస్ఐఐసీ కాలనీ అధ్యక్షులు



నేతి రాజు, సీనియర్ సిటిజన్స్ సాయిబాబా, కాలనీ వాసులు చెక్క సురేష్, భాస్కర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి నగర్‌లో స్వామి వివేకానంద జయంతి వేడుకలు

### విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : మహనీయుడు, మహా మేధావి స్వామి వివేకానంద జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 281వ డివిజన్ రంగారెడ్డి నగర్‌లో కార్యక్రమం నిర్వహించారు. వల్లెపు వేణు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, భారతదేశ కీర్తిని ప్రపంచానికి చాటిన మహనీయుడు స్వామి వివేకానందుడని కొనియాడారు. యువతకు ఆదర్శప్రాయమైన జీవితం ఆయనదని, స్వామి వివేకానంద ఆలోచనలు, సేవా భావన ఈనాటి యువతరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. స్వామి వివేకానంద జయంతిని జాతీయ యువ దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమని అన్నారు.

అనంతరం కార్యక్రమంలో భాగంగా అక్కడి నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు మోటే శ్రీనివాస్ యాదవ్, బాలరాజ్, రమేష్, రమేష్ మంజుల్కర్, షాకీర్, బండారి నారాయణ, అరవ వెంకట్, మల్లం శ్రీనివాస్ గౌడ్, తోకల శ్రీనివాస్, రమణారెడ్డి, శంకర్ గౌడ్, నాగన్న, జ్ఞానేశ్వర్ రెడ్డి, పరుసు వేణు, బస్తీ పెద్దలు సంతోష్, యాదిరెడ్డి, వెంకటేష్, గోపాల్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్‌లో కలుషిత నీటి సరఫరా నివారించాలి : కార్పొరేటర్ ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో కలుషిత నీటి సరఫరా జరుగుతుందని ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ కోరారు. సోమవారం ఆయన, కాంగ్రె స్ నాయకులతో తరలి వెళ్లి, జలమండలి ఎండి అశోక్ రెడ్డి ని కలిసి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ అనేక కాలనీ లలో మౌలిక సదుపాయాల కల్పన కోసం అవస రమైన నిధులను మంజూరు చేయా లని ఆయన కోరారు. తన వినతికి జలమం డలి ఎండి అశోక్ రెడ్డి సానుకూలంగా స్పం దించారని కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ తెలిపా రు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాబు, సత్యనారాయణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద ఆశయాల సాధనకు కృషి చేయాలి:

### కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్



మల్కాజిగిరి,మేజర్ న్యూస్: స్వామి వివేకానంద చేసిన సేవలు అజరామరం అని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు. సోమవారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని గౌతంనగర్ డివిజన్ పరిధిలోని ఈస్ట్ ఇందిరా నెహ్రూనగ ర్ లోని స్వామి వివేకానంద విగ్రహానికి ఆమె పూలమాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు. అనంతరం కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ మాట్లాడుతూ యువతకు మార్గదర్శి స్వామి వివేకానంద అని, ఆయన బోధనలు, చూపిన మార్గం ఆచరణీయమన్నారు. నేటి యువత స్వామి వివేకానంద ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంక్రాంతి సందర్భంగా కెపిహెచ్బీలో పతంగుల పండుగ

### కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కెపిహెచ్బీ కాలనీలోని రమ్య గ్రౌండ్‌లో పతంగుల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీఎల్పీ మాజీ నాయకుడు దివంగత పి. జనార్దన్ రెడ్డి జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను బండి రమేష్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం చిన్నారులకు పతంగులు అందజేసి వారితో కలిసి పతంగులు ఎగురవేసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యం శ్రీరంగం, తూము వేణు, సంజీవరావు, దినేష్ కుమార్, మైకేల్, ప్రవీణ్, కృష్ణ రాజ్‌పుత్, రజిత, వనజ తదితరులు పాల్గొన్నారు.



# కళాశాలలో టీచర్ వేధింపులు.. ఇంటర్ విద్యార్థిని వర్షిణి మృతి

## మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నేతల పరామర్శ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరికి చెందిన ఓ విద్యార్థిని తను చదువుతున్న కళాశాలలోనే ఇంగ్లీషు టీచర్ వేధింపులకు బలైంది. బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందిన సదరు విద్యార్థిని గుడ్డేటి వర్షిణి కుటుంబాన్ని సోమవారం కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి డివిజన్ అధ్యక్షుడు జీడి సంపత్ కుమార్ గౌడ్ మారుతీనగర్ లోని మృతురాలి ఇంటికి వెళ్లి పరామ ర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థిని మృతికి గల కారణాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం జీడి సంపత్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ మల్కాజిగిరి మారుతీనగర్ కు చెందిన గుడ్డేటి మాలతి నర్సింగ్ ల చిన్న కుమార్తె గుడ్డేటి వర్షిణి. సికింద్రాబాద్ మారేడ్ పల్లిలో ని మునగ రామ్మోహన్ రావు ప్రభుత్వ బాలికల కళాశాల లో ఇంటర్ ఎంపీసీ చదువుతుందని చెప్పారు. విద్యార్థినిపై కళాశాలకు చెందిన ఇంగ్లీష్ టీచర్ వేధింపులు అధికం కావడంతో తీవ్ర మనస్థాపానికి గురై బ్రెయిన్ స్ట్రోక్ తో ఆమె మృతి చెందిందన్నారు. మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆయన భరోసా నిచ్చారు. ఈ విషాదకర ఘటనను మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకెళ్లి, కారకురాలైన టీచర్ ని కళాశాల నుండి సస్పెండ్ చేయిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగేష్ గౌడ్, మల్కాజిగిరి యూత్ కాంగ్రెస్ అధ్య క్షుడు చరణ్ జిత్ గౌడ్, నాయకులు అరుణ్ గోగికర్, శ్రీశైల ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తి ప్రదాత, మార్గదర్శి స్వామి వివేకానంద

## బిఎన్‌రెడ్డినగర్ కంటెస్టెడ్ కార్పోరేటర్, సామాజిక కార్యకర్త గద్దె విజయ్‌నేత

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃయువతకు స్ఫూర్తి ప్రధాత, మార్గదర్శి, భారత దేవ ఔన్నత్యాన్ని ప్రపంచ దశదిశలా చాటిన చైతన్య మూర్తి స్వామి వివే కానంద అని వారి స్ఫూర్తిని నేటి యువత అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందనిబిఎ న్‌రెడ్డినగర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పోరేటర్, సామాజిక కార్యకర్త గద్దె విజయ్‌నేత పేర్కొన్నారు. స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీఓస్‌కాలనీ స్వామి వివేకానంద పార్క్ ఆవరణలో గల వివేకానందుని విగ్రహానికి విజయ్‌నేత పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్‌రావు, వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సిహెచ్.వి.ఆర్.కె మూర్తి, శ్రీ మతి జిని శ్రీలత, భావన రుషి కో ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ దీపు సతీష్ వెంకటేశ్వరర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



## నిమ్మల రామకృష్ణ గౌడ్ జన్మదినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు,ముగ్గుల పోటీలు



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : హఫీజ్‌పేట్ డివిజన్‌కు చెందిన బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నిమ్మల రామకృష్ణ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని హఫీజ్‌పేట్‌లో పలు సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేయడంతో పాటు సుమారు 500 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం నిమ్మల అరుణ, శాంతి రామకృష్ణ గౌడ్‌ల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళల కోసం ముగ్గుల పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన పుష్పకు మొదటి బహుమతి మిక్సర్ గ్రైండర్, సురేఖకు రెండవ బహుమతి ప్రెజర్ కుక్కర్, వాణికి మూడవ బహుమతి మినీ ప్రెజర్ కుక్కర్ అందజేశారు. పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ చీరలు పంపిణీ చేయగా, చిన్నారులకు టిఫిన్ బాక్స్‌లను బహుమతులుగా అందించారు.తదనంతరం నిమ్మల రామకృష్ణ గౌడ్ కేక్ కట్ చేసి, శాలువాలతో సత్కరించి మిత్రులు, శ్రేయోభిలాషులు, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నిమ్మల వేణుగోపాల్ పటేల్, అరుణ, మేరాజ్, రాజు, నదీం, విఠల్, విజయ్, సోమేశ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప రాజకీయ నాయకుడు పీజేఆర్ : ఎమ్మెల్యే గాంధీ

## పీజేఆర్‌కు ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్లు





కొండాపూర్,మేజర్ న్యూస్ : దివంగత నేత మాజీ సీఎల్పీ నాయకుడు పి జనార్దన్ రెడ్డి గొప్ప రాజకీయ నాయకుడని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. సోమవారం పీజేఆర్ 78వ జయంతి సందర్భంగా మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఇజ్జత్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన విగ్రహానికి ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్లు జగదీశ్వర్ గౌడ్ , హమీద్ పటేల్ లతో కలిసి పీజేఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీజేఆర్ కార్మిక నాయకుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మంత్రిగా పనిచేశారని అన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గం నుండి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి అనునిత్యం ప్రజల కోసం పరితపించే నాయకుడు పీజేఆర్ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ,మహిళలు, కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయిన నాయకులు పీజేఆర్ – రాములు నాయక్



ఎర్రగడ్డ..మేజర్‌న్యూస్.. ఎల్లప్పుడు ప్రజల సంక్షేమం కోసం పాటు పడుతూ వారి గుండెల్లో చెరుగని మద్ర వేసుకున్న నాయకులు పీజేఆర్ అని మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర వ్యవసాయ శాఖ వెల్ఫేర్ బోర్డు సభ్యులు రాములు నాయక్ గుర్తు చేశారు. పీజేఆర్ 78వ జయంతి సందర్భంగా డివిజన్ పరిధిలోని ఆనంద్‌నగర్ కూడలిలో సోమవారం జరిగిన జయంతి వేడుకల్లో రాములు నాయక్ ముఖ్యఅతిధిగా హాజరై పీజేఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు మోసిన్ ఖురేషి , కృష్ణ కుమార్, పోతరాజు నర్సింగ్, ఎన్‌ఎస్‌కే రాజు, శివ కుమార్, రవి గౌడ్, సురేష్ గౌడ్, రమేష్ నాయక్, ఆకాష్ , రఘు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :స్వామి వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం కర్మన్ఘాట్ శ్రీ ధ్యానాంజనేయ యూత్ అసోసియేషన్ వివేకానంద సర్కిల్ దగ్గర స్వామి వివేకానంద 163వ జయంతి ఉత్సవాలు ఘనంగా సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు దేవ్ రెడ్డి సుధీర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ లక్ష్మీ ప్రసన్న, ముద్రబోయిన శ్రీనివాసరావు, మాధవ్ నగర్ కాలనీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్, ఊరుకొండ రమాదేవి,డాక్టర్ ప్రణీత్, ఉషందర్,భాను ప్రకాష్ రెడ్డి,ఇతర ఇతర నాయకులు పాల్గొన్నారు.

# మానసిక వికలాంగులకు అన్నదానం

## సాధించాలన్న సంకల్పం ఉంటే లక్ష్యం దూరం కాదు : సామాజిక కార్యకర్త చేపూరి శంకర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమదర్ తెరిస్సా ఛారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163వ జయంతి, జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని శాంతినికేతన్ మానసిక వికలాంగుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని వారికి బోజనం, పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న సామాజిక కార్యకర్త చేపూరి శంకర్ మాట్లాడుతూ అసాధ్యాన్ని సాధంచేవరకు ప్రయత్నించే సంకల్పం ఉన్నప్పుడు లక్ష్యం దూరం కాదన్నారు. భయం లేని, ఆత్మ విశ్వాసంతో ఉన్న వారే జీవితంలో గొప్ప విజయాలు సాధిస్తారని స్వామి వివేకానంద సూక్తులను గుర్తు చేశారు. స్వామి వివేకానంద, మదర్ తెరిస్సా స్ఫూర్తితో తమ స్వచ్ఛంద సంస్థ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తోందని, యువత సామాజిక సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాంతినికేతన్ ఫౌండేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ లగిశెట్టి బాలేశ్వర్, రాదాకృష్ణతో పాటు కీర్తి, గౌతమ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# శంభీపూర్‌లో స్వామి వివేకానంద జయంతి వేడుకలు

## వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసిన బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ కృష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ పరిధిలోని 296వ డివిజన్ శంభీపూర్‌లో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు శంభీపూర్ కృష్ణ పాల్గొని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శంభీపూర్ కృష్ణ మాట్లాడుతూ, జనవరి 12న జరుపుకునే స్వామి వివేకానంద జయంతి దేశ యువతకు మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఆత్మవిశ్వాసం, సేవాభావం, శారీరక-మానసిక బలం అనే విలువలను యువతలో నాటడమే లక్ష్యంగా స్వామి వివేకానంద జన్మదినాన్ని జాతీయ యువ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు.
వేదాంతం, యోగాలను ప్రపంచానికి పరిచయం చేసిన మహనీయుడు స్వామి వివేకానంద అని, చికాగోలో జరిగిన ప్రపంచ మతాల పార్లమెంట్‌లో ఆయన చేసిన చారిత్రాత్మక ప్రసంగం భారతదేశ ఆధ్యాత్మిక శక్తిని ప్రపంచానికి చాటిందని తెలిపారు. ఆధ్యాత్మిక ఉద్ధరణతో పాటు సామాజిక సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని స్థాపించిన రామకృష్ణ మిషన్ సేవలు నేటికీ సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తిరుమలేష్, శ్యామ్ రావు, ఉట్ల శ్రీహరి, శ్రీశైలం, మల్లేష్, బాలకృష్ణ, సుధాకర్, నర్సింగ్, వినోద్, కళ్యాణ్, అనిల్, సాయి, నవీన్, బబ్లూ, కుమార్ పాల్గొన్నారు.

# మూసాపేట్‌లో ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

### కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఏఐసీసీ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను ఆదివారం మూసాపేట్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా బండి రమేష్ కేక్ కట్ చేసి కార్యకర్తలు, నాయకులకు పంచిపెట్టారు. అలాగే వసుంధర ఆస్పత్రి సౌజన్యతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించి ప్రజలకు వైద్య సేవలు అందించారు.
ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, ప్రియాంక గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ తిరిగి పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలపై పోరాడే శక్తిగా కాంగ్రెస్ పార్టీ మళ్లీ ఎదుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యం శ్రీరంగం, తూము వేణు, సతీష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, దినేష్ కుమార్, తూము వినయ్, కృష్ణ రాజ్‌పుత్, కిట్టు, సలీం, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

# భౌరంపేట్‌లో స్వామి వివేకానంద జయంతి వేడుకలు

### డివిజన్ నాయకులు విగ్రహానికి పూలమాలలు వేసి యువతకు స్ఫూర్తి



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 295 డివిజన్ భౌరంపేట్‌లో జాతీయ యువజన దినోత్సవం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఘన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక డివిజన్ నాయకులు స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వామి వివేకానంద యువతలో ఆత్మవిశ్వాసం, ధైర్యం, దేశభక్తి నింపిన మహానుభావుడు అని, "లేచి నిలబడండి లక్ష్యాన్ని చేరే వరకు ఆగకండి" అన్న ఆయన సందేశం నేటి యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు. అలాగే, విద్య కేవలం పుస్తకాలలోని జ్ఞానం మాత్రమే కాదని, వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే శక్తిగా ఉన్నదని ఆయన బోధించారని అన్నారు. కార్యక్రమంలో భౌరంపేట్ పిఎసిఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, నాయకులు మిద్దెల యాదిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, పీసరి కృష్ణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# 'ది వాయిస్ ఆఫ్ డా.కేజే యేసుదాసు' వైఎస్ రామకృష్ణ!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ది వాయిస్ ఆఫ్ డా.కేజే యేసుదాసు గా గాయకుడు వైఎస్ రామకృష్ణను అభివర్ణించారు సీనియర్ గాయకుడు రామసుబ్రహ్మణ్యం శ్రీధరం . కురిసెను హృదయంలో త ఏనేజల్లులు!-శీర్షికన సుబ్బు మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో సినీసంగీత విభావరిని త్యాగరాయగానసభలో నిర్వహించారు. డా.వంశీరామరాజు డా.వినోద్‌బాబు,వడ్లకొండ వెంకట్రావ్, డా.బి.సుబ్బారావు,ఎం. వెంకటేశ్వరరావు , డా.సురేఖామూర్తి తదితరులు అతిథులుగా హాజరై గాయనీ గాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గాయకుడు వైయస్ రామకృష్ణ దంపతులను ఆత్మీయంగా సత్కరించారు. డా.కేజే యేసుదాసు పుట్టినరోజును పురస్కరించుకుని ఈ వేడుక జరిగింది.సుమారు 20మంది గాయనీ గాయకులు పాటలను పాడి అలరించారు. శారదారాజ, క్రిష్ణవేణి స్వరకళ్యాణి, జయలలిత,కే.సులక్షణ,శారద,శేషుకుమార్, డా.రవీంద్రనాథ్ ఆచార్య, రవి, రామకృష్ణ, భానుకిరణ్, అరుణ్‌కుమార్,జయంత్, నితిన్,బాలమురళి, రాఘవన్,కిరణ్‌కుమార్, శ్రీనివాస్ -తదితరులు పాటలను పాడారు. తెలుగు,హిందీపాటల గాయకుడు రామసుబ్రహ్మణ్యం 'సుబ్బు మ్యూజిక్ అకాడమీ'ని ఏర్పాటు చేసి ఔత్సాహిక గాయనీ గాయకులకు ఓ వేదికను అందించి సినీసంగీతానికి తనదైన సేవను అందిస్తున్నారని, గాయనీగాయకులను ఆదరిస్తున్నారని కోరారు. వైఎస్ రామకృష్ణ తన మధుర కంఠంతో గాయనీ గాయకులకు మార్గదర్శిగా నిలుస్తున్నారని డా.వంశీరామరాజు వైఎస్‌ను అభినందించారు.

# వివేకానంద నగర్‌లో స్వామి వివేకానంద జయంతి వేడుకలు

### ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని వివేకానంద నగర్ కాలనీ మెయిన్ రోడ్డులో ఉన్న స్వామి వివేకానంద విగ్రహం వద్ద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ, స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకుని యువత మంచి మార్గంలో నడవాలని సూచించారు. స్వామి వివేకానంద స్ఫూర్తితో దేశ యువత సక్రమ దిశలో ముందుకు సాగితే భారతదేశ ఖ్యాతి ప్రపంచ దేశాలకు మరింతగా విస్తరిస్తుందని అన్నారు. యువత స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ సీనియర్ నాయకులు చంద్రకాంతరావు, సంజీవరెడ్డి, రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి, జి. ప్రసాద్, మల్లయ్య, విద్యా కల్పన, ఏకాంత గౌడ్, శ్రీధర్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 'జై తెలుగు రాజ్యం' క్యాలెండర్ ఆవిష్కరణ!: గోపరాజు రవి




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : తెలుగు రాజ్యం కల్చరల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్.రవికుమార్ ఆధ్వర్యంలో 'జై తెలుగు రాజ్యం' క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.సంస్థ కార్యాలయంలో ఈ వేడుక జరిగింది.గోపరాజు పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకుని తన కాలేజీ స్నేహితులతో కలిసి గోపరాజు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో డీటీ రామారావు,మురళీకృష్ణ, వెంకటేష్, ఐలేష్, రఘు,శర్మ, గణేష్, దేవేందర్(శ్రీవివేకానంద కాలేజీ -విద్యానగర్)లు పాల్గొన్నారు. కళాకారులకు వేదికగా తమ సంస్థ పనిచేస్తుందని వరుసగా ఏడోసంవత్సరం క్యాలెండర్‌ను ప్రకటించామన్నారు. మద్యం, సిగరెట్టు డ్రగ్స్ గంజాయి ఆరోగ్యానికి హానికరము అనే నినాదం పాటు నీరు , సమయం వృధాచేయకండి అనే నినాదాన్ని క్యాలెండర్‌లో వేసి ఆరోగ్యకరమైన 2 తెలుగు రాష్ట్రాలు వర్ధిల్లాలని కోరుతున్నామని గోపరాజు కోరారు. ఆంధ్రమాతను, తెలంగాణ తల్లిని ఇద్దరినీ తెలుగు వారంతా గౌరవించి, పూజించి ,స్ఫూర్తి పొందాలని తమ ఆకాంక్ష అన్నారు. ఎందరో మహానుభావులు పుట్టిన తెలుగు నేలకు ఎప్పుడు జయంలే కలగాలని గోపరాజురవి కోరారు. సమాజసేవతో పాటు కళలను ఆరాధిస్తున్న ప్రోత్సహిస్తున్న రవిని మిత్రులు అభినందించారు. రాజకీయాల పట్ల మక్కువ ఉన్న రవి ఆ రంగంలోకూడా విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.

# సంక్రాంతి సంబరాలు!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : పల్లవి చరణ్ మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో సినీగీతాల విభావరి త్యాగరాయగానసభలో జరిగింది.గాయని భాగ్యలక్ష్మిని ఈ కార్యక్రమంలో సత్కరించారు.' బెస్ట్ సింగర్' అవార్డును ఆమెకు అందించారు. తన ప్రతిభతో ఎదుగుతూ, ఎదిగినంత కాలం ఒదిగి ఉండే స్వభావం భాగ్యలక్ష్మి గాయనిదని ప్రముఖ సమాజసేవకురాలు పి.అంజని పేర్కొన్నారు. పల్లవి చరణ్ సంస్థ ప్రతినిధులను అంజని అభినందించారు.అనురాధ,సరస్వతి,కళ్యాణి శ్రీనివాస్,భాగ్యలక్ష్మి, శ్రీనివాస్, మురళి,వెంకటేష్,వినయ్, సుబ్రహ్మణ్యం-పాటలను పాడారు.అంజనీకుమారి, స్వాతి చౌదరి అతిథులుగా హాజరయ్యారు. పల్లవి చరణ్ సంస్థ అధినేత రమణారెడ్డి ఈ వేడుకను త్యాగరాయగానసభలో ఘనంగా నిర్వహించారు.



స్వామి వివేకానంద 163 వ జయంతి సందర్భంగా మాధవ నగర్ కాలనీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు తెలిపారు. కర్మన్ ఘాట్ మేజర్ న్యూస్

# ముగ్గుల పోటీలు



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ నగరంలో పలు ప్రాంతాల్లో జరిగిన ముగ్గులపోటీల్లో న్యాయనిర్ణేతలుగా బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు మహిళామోర్చా రాష్ట్రమాజీ అధ్యక్షురాలు గీతామూర్తి పాల్గొని మహిళలను అభినందించారు. బీజేపీ నేత సుధ ర్ని, ఉదయ్‌కిరణ్ ఈ ముగ్గులపోటీలు నిర్వహించారు. ఈమేరకు గీతామూర్తి ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.బీజేపీ నేతలు-ప్రసన్న , సుజాత, ధనలక్ష్మి, తిరుమల ,కౌన్సిలర్ జీవగన్, ఆర్మీ అధికారులు పాల్గొన్నారని తెలిపారు.

# ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం

## తెలంగాణ గజిటెడ్ అధికారుల సంఘం హెచ్చరిక

హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): ప్రభుత్వ పాలనలో కీలక పాత్ర పోషిస్తున్న ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై, ముఖ్యంగా మహిళా అధికారులను లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియా మరియు కొన్ని పత్రికల్లో వస్తున్న అనుచిత కథనాలపై తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (౧+రూా) తీవ్రంగా మండిపడింది. బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తూ అధికారుల మనోభావాలను దెబ్బతీసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.అధికారుల గౌరవానికి భంగం కలిగిస్తే ఖబర్దార్! హైదరాబాద్ జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు ఎం.బి. కృష్ణ యాదవ్, కార్యదర్శి ఎం.ఏ. అబ్దుల్ ఖాదర్ ఇతర నాయకులతో కలిసి ఒక ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నిరాధార కథనాలు ఇటీవల కాలంలో ప్రింట్



మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో ఉన్నత స్థాయి అధికారులపై నీతిమాలిన ప్రకటనలు చేయడం, అసత్య కథనాలు రాయడం సభ్య సమాజానికి సిగ్గుచేటని వారు పేర్కొన్నారు. మహిళా ఉద్యోగులనే లక్ష్యంగా చేసుకుని కథనాలు రాయడాన్ని సంఘం తీవ్రంగా ఖండించింది.

మహిళా అధికారుల ఆత్మగౌరవానికి భంగం కలిగిస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఇష్టానుసారంగా రాతలు రాసే వారిపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏదైనా రాసే ముందు వాస్తవాలను సరిచూసుకోవాలని సూచించారు.౧ "ప్రభుత్వ యంత్రాంగం రాత్రింబవళ్లు ప్రజల కోసం శ్రమిస్తుంటే, వారి మనోధైర్యాన్ని దెబ్బతీసేలా ప్రవర్తించడం సరికాదు. అధికారులకు, ముఖ్యంగా మహిళా ఉద్యోగులకు మా సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందిఅన్ని వేళల మా సంఘం పూర్తి సహాయ సాకారం అందిస్తామని, ఎవరు కూడ అధైర్య పడవద్దని , నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీ ఆశన్న, వి. శ్రీరామ్, రమణ మరియు మహిళా ప్రతినిధులు శ్రీమతి ఎంజులరెడ్డి తదితరులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

# భూగర్భ డ్రైనేజీ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడమే తమ లక్ష్యం : ఎమ్మెల్యే గాంధీ

## యూజీడీ పనులకు కార్పొరేటర్లు హమీద్ పటేల్,జగదీశ్వర్ గౌడ్ లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన





మాదాపూర్,మేజర్ న్యూస్ : భూగర్భ డ్రైనేజీ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.సోమవారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ ఏ బ్లాక్, ప్రేమ్ నగర్ ఏ బ్లాక్, ప్రేమ్ నగర్ బి బ్లాక్, మాదాపూర్ విలేజ్, కావూరి హిల్స్ కాలనీలలో రూ.1 కోటి 91 లక్షల 50 వేల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులకు అదేవిధంగా మాదాపూర్ డివిజన్ పరిధిలోని రూ.1ఒక కోటి 55 లక్షల రూపాయల అంచనా వ్యయంతో మాదాపూర్ డివిజన్ పరిధిలోని బిక్షపతి నగర్, ఇజ్జత్ నగర్, చంద్ర నాయక్ తండా, హరిజన బస్తీ, అరుణోదయ కాలనీలలో ఆయా డివిజన్ ల కార్పొరేటర్లు హమీద్ పటేల్,జగదీశ్వర్ గౌడ్ ,జలమండలి అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజీ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడమే తమ లక్ష్యమని తెలిపారు.నిత్యం మురుగు నీరు పొంగే ప్రాంతాలకు ప్రథమ ప్రాధాన్యతనిచ్చి, పనులను వేగంగా మరియు నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేస్తామని తెలిపారు. ఎలాంటి చిన్న సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకొస్తే తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, స్వచ్ఛమైన త్రాగునీటి పైప్‌లైన్‌ల నిర్మాణం ద్వారా ప్రజలకు శుద్ధమైన నీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ఆదర్శవంతమైన అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే గాంధీ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు జనరల్ మేనేజర్ ఆర్ కృష్ణ, డీజిఎం శరత్ రెడ్డి, మేనేజర్ విక్రమ్ రెడ్డి,నాయకులు, కార్యకర్తలు, మహిళలు,కాలనీ వాసులు, స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సేవలు ఒకే చోట పొందే విధంగా ఈ కార్యాలయం ప్రజలకు ఎంతో ఉపయోగకరం : ఎంపీ ఈటల రాజేందర్

## మల్కాజ్‌గిరిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంకు శంకుస్థాపన

కూకట్ పల్లి మేజర్ న్యూస్, మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేసి కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ స్టాంపుల శాఖ అధికారులు ఎంపీ ఈటెల రాజేందర్‌కు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ద్వారా ప్రజలకు రిజిస్ట్రేషన్ సంబంధిత సేవలు మరింత వేగవంతంగా, సులభంగా అందుబాటులోకి వస్తాయని అన్నారు. ప్రభుత్వ సేవలు ఒకే చోట పొందే విధంగా ఈ కార్యాలయం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి




రాజేశ్వరరావు , అలాగే రిజిస్ట్రేషన్ స్టాంపుల శాఖ అధికారులు, బీజేపీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నరేంద్రుని బోధనలు స్ఫూర్తిగా తీసుకోవాలి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : స్వామి వివేకానంద 164 వ జయంతిని హిమాయత్ నగర్ డివిజన్లో బిజెపి నేతలు ఘనంగా నిర్వహించారు. డివిజన్ అధ్యక్షురాలు మాధవి ఆధ్వర్యంలో నరేంద్రుని చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఆయన బోధనలను స్మరించుకున్నారు. అనంతరం నేతలు మాట్లాడుతూ, నరేంద్రుని జన్మదినోత్సవాన్ని జాతీయ యువజన దినోత్సవం గా భారత ప్రభుత్వం దశాబ్దాలుగా నిర్వహిస్తుందని అన్నారు.దేశఖ్యాతిని ఖండాంత రాల్లో చాటిన గొప్ప యోధుడిగా కీర్తించారు. ఆయన బోధనలు నేటితరం యువకుల్లో స్ఫూర్తి కలిగిస్తున్నాయని అన్నారు. ఆయన చూపిన బాటలో మనమంతా నడవాలని చాటి చెప్పారు. ఆనాడే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళి అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎన్ .మల్లేష్, వేణు గౌడ్, శేఖర్ యాదవ్, శ్రీధర్, నర్సింగ్ ముదిరాజ్, నర్సింగ్ గౌడ్, అభిషేక్ యాదవ్, నవీన్, వేణుగోపాల్ యాదవ్, నరహరి, వాణి తదితరులు పాల్గొన్నారు

# మధురానగర్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్లోని మధుర నగర్ కాలనీలో సోమవారం స్థానిక కార్పొరేటర్ కళ్యాణ్ నవజీవన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణం పనులను పరిశీలించి నాణ్యతతో చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్,సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, ఏఈ మల్లికార్జున్, వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్, కాలనీ అధ్యక్షులు అమల్ నాయక్, నరేష్ నాయక్, హేమ నాయక్, బండారి భాస్కర్, భరత్, గోపాల్ నాయక్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద యువతకు ఆదర్శప్రాయుడు

- వడ్డేపల్లి రాజేశ్వరరావు
- స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : స్వామి వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకొని కూకట్‌పల్లి వివేకానంద నగర్ కాలనీ అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కాలనీ కమిటీ సభ్యులతో కలిసి వివేకానంద నగర్‌లోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వామి వివేకానందు యువతకు ఆదర్శప్రాయుడని అన్నారు. ఆయన బోధించిన దేశభక్తి, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం వంటి విలువలు నేటి సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. యువత ఈ విలువలను ఆచరణలోకి తీసుకురావడం ద్వారా దేశాభివృద్ధికి తోడ్పడగలరని తెలిపారు. అలాగే కాలనీ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతుల కల్పన, స్థానిక సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు, స్థానిక బీజేపీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వివేకానందులకు ఘనంగా నివాళులు అర్పించారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# స్వామి వివేకానంద జయంతి సందర్భంగా 'శ్రీ స్వామి వివేకానంద స్ఫూర్తి పురస్కారాలు

## - 2026' ఘన ప్రదానోత్సవం - స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ తెలుగు సారస్వత పరిషత్ మరియు శ్రీ ఆదిలీల ఫౌండేషన్ (న్యూఢిల్లీ) సంయుక్త ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ స్వామి వివేకానంద స్ఫూర్తి పురస్కారాలు2026 ప్రదానోత్సవ కార్యక్రమాన్ని జనవరి 12న హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాజ గానసభ వేదికగా నిర్వహించారు.సామాజిక, ఆధ్యాత్మిక, వైద్య తదితర రంగాల్లో విశిష్ట సేవలు అందించిన ప్రముఖులను ఈ పురస్కారాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రముఖ రచయిత్రి, రేకీ థెరపీ గ్రాండ్ మాస్టర్, ఫ్యామిలీ కౌన్సిలర్, సామాజికవేత్త లక్ష్మి కమలాకర్ కి శ్రీ స్వామి వివేకానంద స్ఫూర్తి పురస్కారం2026ను ప్రదానం చేశారు. మరో ప్రముఖుడు సీఈఓ రాందేవ్ రావు ఆసుపత్రి డాక్టర్ నత్త యోబు, ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ యోబు మాట్లాడుతూ, ఈ అవార్డు స్వీకరించడం ద్వారా తనపై బాధ్యత మరింత పెరిగిందని అన్నారు. స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకుని సమాజానికి మరింత సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతామని తెలిపారు. ఈ పురస్కారాన్ని రాందేవ్రావు ఆసుపత్రిలో సేవలందిస్తున్న డాక్టర్లు, సిబ్బంది అందరికీ అంకితమిస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సముద్రాల వేణుగోపాలచారి, వకులాభరణం కృష్ణమోహన్, డాక్టర్ ఎస్. ఆదినారాయణ, కేశీరాజు రాం ప్రసాద్, నర్సిరెడ్డి, బడే సాహెబ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. అనేక మంది మేధావులు, ప్రముఖుల సమక్షంలో ఈ అవార్డు ప్రదానోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు.

# ఆల్విన్ కాలనీ ఎల్లమ్మబండ్ జడ్పిహెచ్ఎస్ పాఠశాల భూమి కాపాడడంలో బిజెపి కృషి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి రెవెన్యూ మండలంలో ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ్లో జడ్పిహెచ్ఎస్ పాఠశాల నిర్మాణానికి 2022లో కేటాయించిన 4 ఎకరాలు 20 గుంటల ప్రభుత్వ భూమిని ఆక్రమణదారుల నుండి కాపాడేందుకు బిజెపి నేతలు శ్రద్ధ వహించారు. నవంబర్ 22, 2025న కూకట్పల్లి మండల రెవెన్యూ అధికారికి అసెంబ్లీ బిజెపి ఇంచార్జ్ రవికుమార్ యాదవ్ నేతృత్వంలో వినతిపత్రం సమర్పించినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోనట్లయినందున, స్థానిక నేతలు, సభ్యులు సహకారంతో ఈ అంశాన్ని చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.తర్వాత, ఎంపీ సూచన మేరకు మేడ్చల్ జిల్లా కలెక్టర్ (ప్రజావాణి) కార్యాలయంలో డిఆర్ఓ దృష్టికి ఈ లెటర్ తీసుకువెళ్లి, లా అధికారి, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ చంద్రావతి గారికి బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, న్యాయవాది వీరమల్ల కేశవరావు ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ భూమిని కాపాడి ప్రహరీని వెంటనే ఏర్పాటు చేసి పాఠశాల నిర్మాణం కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు అల్లూరి రామరాజు, జిల్లా కార్యదర్శి మణిభూషణ్, డివిజన్ మాజీ అధ్యక్షులు కమలాకర్ రెడ్డి, శ్రీ రామ్ రెడ్డి, శైలేష్ తదితరులు పాల్గొన్నారు.

# పి.ఆర్.నగర్లో స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు

## విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : పి.ఆర్.నగర్లో స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దేశ యువతకు శాశ్వత స్ఫూర్తిగా నిలిచిన మహనీయుడు స్వామి వివేకానందుడని కొనియాడారు. ఆయన బోధనలు, ఆలోచనలు ఈనాటి యువతరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. స్వామి వివేకానంద జయంతిని జాతీయ యువ దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమని, యువత స్వామి వివేకానంద ఆదర్శాలను అనుసరించి సమాజాభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద జయంతి సందర్భంగా రాజేశ్వరి వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమాలు

## వృద్ధులతో స్వామి వివేకానంద భావాలపై చర్చ




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ కూకట్పల్లి ఆధ్వర్యంలో రాజేశ్వరి వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కూకట్పల్లి సెక్రటరీ లయన్ యక్కంటి వెంకట రెడ్డి, అలాగే లయన్స్ క్లబ్ ఆఫ్ కూకట్పల్లి సభ్యురాలు, వృద్ధాశ్రమ నిర్వాహకురాలు రాజేశ్వరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేక్ కటింగ్ నిర్వహించి, వృద్ధులకు అన్నప్రసాదం, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం స్వామి వివేకానంద బోధనలు, ఆయన అత్యున్నత ఆలోచనలు, సేవాభావం గురించి వృద్ధులతో చర్చించారు. స్వామి వివేకానంద జీవన తత్వం సమాజంలోని అన్ని వర్గాలకు, ముఖ్యంగా యువతతో పాటు వృద్ధులకు కూడా స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. వృద్ధుల సంక్షేమం, సేవా భావనే లక్ష్యంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కూకట్పల్లి ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తోందని నిర్వాహకులు తెలిపారు.



# యువజన దినోత్సవం

ముషీరాబాద్,మేజర్న్యూస్ :జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని బిజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.గోపాల్ చిక్కడపల్లి పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. వివేకానందుని చిత్ర పటానికి పూలమాలలు వేసి , వివేకానంద స్ఫూర్తిని వివరించారు గోపాల్. ఈ కార్యక్రమంలో చామర్తి వాణీశ్వరశాస్త్రి, దోనేటి సత్యం, గోవర్ధన్, నాగేశ్వరరావు, ప్రసాద్, సురేశ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మూసాపేట్లో పి. జనార్ధన్ రెడ్డి జయంతి వేడుకలు

## చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ ఇంచార్జీ బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :మాజీ మంత్రి కార్మిక నాయకుడు, పేదల హక్కుల కోసం నిరంతరం పోరాడిన యోధుడు దివంగత నేత పి. జనార్ధన్ రెడ్డి జయంతి సందర్భంగా మూసాపేట్ ఆంజనేయ నగర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మూసాపేట్ డివిజన్ మాజీ అధ్యక్షుడు చున్నూ పాషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన దివంగత నేత పి. జనార్ధన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ, కార్మిక వర్గం, పేదల సంక్షేమం కోసం పి. జనార్ధన్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చూపిన నిబద్ధత నేటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గొప్పిశెట్టి రాఘవేంద్ర, తూము వేణు, ఎల్లేష్ యాదవ్, తూము సంతోష్, సప్పిడి భాస్కర్ రావు, తూము సచిన్ తదితరులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీ స్పెషల్ ఈ-వేస్ట్ డ్రైవ్కు విశేష స్పందన

## 5వ పేజ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ-వేస్ట్ సేకరణ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : జీహెచ్ఎంసీ పిలుపు మేరకు నిర్వహించిన స్పెషల్ ఈ-వేస్ట్ డ్రైవ్కు కాలనీ వాసుల నుంచి విశేష స్పందన లభించింది. 5వ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాడైపోయిన వివిధ రకాల ఎలక్ట్రానిక్ వ్యర్థాలను జీహెచ్ఎంసీ సిబ్బందికి అప్పగించారు.ఈ సందర్భంగా పాడైన సెల్ ఫోన్లు, కంప్యూటర్ పార్ట్స్, ప్రింటర్లు, ల్యాండ్లైన్ ఫోన్లు, సీడీలు, చిప్స్, డిస్కులు, డేటా స్టోరేజ్ పరికరాలు, కేబుల్స్, హార్డ్వేర్ ఉపకరణాలు తదితర ఈ-వేస్ట్ను సేకరించారు. ఈ-వేస్ట్ను శాస్త్రీయంగా నిర్వహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ గంగాధర్, కాలనీ సంఘాల ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్ వి.వి.రావు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి గంధం రాజు, వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ డీవీఎస్ రాజు, కాలనీ యూత్ వింగ్ సెక్రటరీ బ్రహ్మ, శానిటేషన్ సూపర్వైజర్ శ్రీనివాస్, శానిటేషన్ సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# వసంతనగర్లో స్వామి వివేకానంద జయంతి కార్యక్రమం

## యువతకు స్ఫూర్తినిచ్చే వివేకానంద ఆలోచనలు అనుసరించాలి : మాధవరం కాంతారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : యువ శక్తికి స్ఫూర్తిదాయకుడు స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని సోమవారం కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని 251వ వసంతనగర్ డివిజన్, 6వ ఫేజ్లోని సీనియర్ సిటిజన్స్ కార్యాలయం వద్ద ఘన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి దేశబత్తుల సుధారవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జీ మాధవరం కాంతారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, స్వామి వివేకానంద ఆలోచనలు, జీవన విధానం ఈనాటి యువతకు మార్గదర్శకమని అన్నారు. ఆత్మవిశ్వాసం, దేశభక్తి, సేవాభావం వంటి విలువలను యువతలో నాటడమే స్వామి వివేకానంద బోధనల సారమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్లు శంకర్ రెడ్డి, సుబ్బరాజు, పార్టీ నాయకులు మెడక కోటేశ్వరరావు, వినోద్, పవన్, రమేష్, నరేష్ చారి, వరప్రసాద్, శివయ్య పంతులు, మల్లేష్, కనకయ్య, రవికుమార్, కోటి లింగం, సూర్య కుమారి, సులోచన, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాకు విశేష స్పందన

● నారాయణగూడ పద్మశాలి భవన్ లో నిర్వహణ ● హాజరైన అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి ● 800 మంది నిరుద్యోగులు హాజరు ● హర్షం వ్యక్తం చేసిన నిరుద్యోగుల తల్లిదండ్రులు ● నిరుద్యోగులకు సహకారం అందిస్తాం ● అఖిలభారత పద్మశాలి సంఘం రాజకీయ విభాగం అధ్యక్షులు బొల్లా శివశంకర్





హైదరాబాద్, మేజర్ న్యూస్: నేతన్న యాత్ర కమిటీ, అఖిల భారత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. సోమవారం హైదరాబాదులోని నారాయణ గూడా పద్మశాలి భవన్, రాజ్‌మొహల్లా లో అఖిల భారత పద్మశాలి సంఘం, నేతన్న యాత్ర కమిటీ అఖిల భారత పద్మశాలి సంఘం రాజకీయ విభాగం ఆధ్వర్యంలోబొల్లా శివశంకర్ నేతృత్వంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ సమతా ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా విజయవంతంగా నిర్వహించబడింది. ఈ జాబ్ మేళాకు సుమారు 800 మంది నిరుద్యోగ యువత హాజరయ్యారు. ఈ జాబ్ మేళాలో టెక్ మహీంద్రా, జెన్‌ప్యాక్ట్ వంటి సాఫ్ట్‌వేర్ కంపెనీలు, బ్యాంకులు, ప్రముఖ ఔషధ కంపెనీలు, నగరంలోని ప్రముఖ ఆసుపత్రులు మరియు వివిధ రంగాలకు చెందిన సుమారు 50 కంపెనీలు పాల్గొని ఉద్యోగ ఎంపికలు నిర్వహించాయి. ఈ సందర్భంగా మాట్లాడిన బొల్లా శివశంకర్ మాట్లాడుతూ త్వరలోనే తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాల్లో, మహారాష్ట్రలో సోలాపూర్, అలాగే ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి పట్టణాలలో కూడా ఇలాంటి జాబ్ మేళాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో సుమారు 100 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు వారి తల్లితండ్రులు హర్షం వ్యక్తం చేశారు తెలియజేశారు, ఈ కార్యక్రమానికి అఖిల భారతీయ పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి, గడ్డం జగన్నాథం, గుండు ప్రభాకర్, వానపల్లి వెంకటరావు, కొక్కుల దేవేందర్, ప్రముఖ న్యాయవాది వనం విశ్వనాథం, చిల్వేరు పురుషోత్తం, తిలక్, జైరాజు, కటకం రాము, మహిళా ప్రముఖులు న్యాయవాది వనం దుష్యంతుల, పొరండ్ల శారద, నేతన్న యాత్ర టీమ్ సభ్యులు అరుణ పి, సంతోషి కొండబట్టిని, అమరావతి, కీర్తన, రేఖ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## రైల్ నిలయంలో కొత్త ఏకీకృత కార్మిక చట్టాలు, 'లేబర్ కోడ్ 2025'పై అవగాహన" పై సెమినార్




హైదరాబాద్, మేజర్ న్యూస్:నూతనంగా ప్రవేశపెట్టిన కార్మిక చట్టాలపై అధికారులలో అవగాహన కల్పించడానికి, "భారతదేశం యొక్క నూతన ఏకీకృత కార్మిక చట్టాలు, 'లేబర్ కోడ్ 2025'పై ఒక అవలోకనం" అనే అంశంపై సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో సెమినార్ నిర్వహించబడింది. ఈ సెమినార్‌కు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్, ప్రధాన విభాగాధిపతులు, ఇతర సీనియర్ అధికారులు హాజరయ్యారు. సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు, నాందేడ్ మొత్తం 6 డివిజన్లు డివిజనల్ రైల్వే మేనేజర్లు (డీఆర్ఎంలు) వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా పాల్గొన్నారు. 2025 నవంబర్‌లో అమలులోకి వచ్చిన నూతన లేబర్ కోడ్‌ల గురించి కార్మిక ఉ ఉపాధి మంత్రిత్వ శాఖ నుండి హైదరాబాద్ డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) బిశ్వ భూషణ్ ప్రస్టీ అధికారులకు వివరించారు. వేతన కోడ్, పారిశ్రామిక సంబంధాల కోడ్, సామాజిక భద్రతా కోడ్ మరియు ఓ.ఎస్.ఎచ్ ఉ వర్కింగ్ కండిషన్ కోడ్ అనే నాలుగు ఏకీకృత కార్మిక కోడ్‌లపై ఆయన వివరణాత్మక ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సెమినార్ అధికారులలో అవగాహన కల్పించడం మరియు వివిధ విభాగాలకు ఆచరణాత్మక అమలు, సమ్మతి మరియు చిక్కులపై దృష్టి సారించడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రశ్నలను పరిష్కరించడానికి మరియు ఏవైనా సందేహాలను నివృత్తి చేయడానికి ఒక ఇంటరాక్టివ్ సెషన్ కూడా జరిగింది. ఈ సమావేశం రైల్వే రోజువారీ పని విధానాన్నికి సహాయపడుతుంది. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ దక్షిణ మధ్య రైల్వే అధికారులలో కొత్త ఏకీకృత కార్మిక నియమావళిపై అవగాహన కల్పించినందుకు డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్‌ను అభినందించారు.

ఓ టి.వి.ఛానల్‌లో మహిళా ఐ.ఏ.ఎస్. అధికారిణిపై ప్రసారం చేసిన వార్తను ఖండించిన టిజివో,టిఎన్జీవోలు,రెవెన్యూ శాఖ అధికారులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఇటీవల మహిళా ఐ.ఏ.ఎస్. అధికారిణిపట్ల ఓ టి.వి.ఛానల్‌లో అసత్యమైన వార్తను ప్రసారం చేయడంపట్ల సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని ఆవరణలో రెవెన్యూ అధికారులు, టిజివో,టిఎన్‌జివో,డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్,తహసిల్దార్ల సంఘాల నాయకులు నల్ల బ్యాడ్జిలు ధరించి, శాంతియుతంగా తమ నిరసనను వ్యక్తంచేశారు. ఇలాంటి నిరాధారణ ఆరోపణలు భవిష్యత్తులో ఇకపై జరుగకుండా చూడాలని ముక్తకంఠంతో ఖండించి,అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలనికి మెమోరాండంను అందజేశారు. ఈ శాంతియుత నిరసనలో టిజివో జిల్లా అధ్యక్షులు ఎం.బి. కృష్ణా యాదవ్, టిఎన్‌జివో జిల్లా అధ్యక్షులు విక్రమ్‌కుమార్,డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ అధ్యక్షులు కె. రామకృష్ణ, హైదరాబాద్ జిల్లా తహసిల్దార్ల సంఘం అధ్యక్షులు ఎం. ప్రేమ్‌కుమార్,కార్యదర్శులు జి.ఆశన్న,విక్రమ్‌కుమార్, జిల్లా అధికారులు సురేందర్,పవన్‌కుమార్, ఆర్. కోటాజీ,ప్రవీణ్‌కుమార్,ఆర్. రోహిణి, ఇలియాస్ అహ్మద్,వందన,డా. వెంకటి ఉద్యోగులు తదిరులు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పనుల పురోగతిపై డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు నిర్వహించిన వీడియా కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జిల్లాల వారిగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పనుల పురోగతిపై రాష్ట్ర డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు తన ఛాంబర్ నుంచి సోమవారం నిర్వహి ంచిన వీడియో కాన్ఫరెన్స్‌లో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి పాల్గొన్నారు.

# ఈనెల 20న కళాకారుల చలో హైదరాబాద్

● నిరుద్యోగ కళాకారులకు తక్షణమే సారథిలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలి ● పోస్టర్ ఆవిష్కరణలో జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్

హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో తమ ఆటపాటలతో ఊరురా ధూంధాం నిర్వహించి తెలంగాణ భావజాలాన్ని పల్లె పల్లెకు తీసుకువెళ్లిన కళాకారుల కు తక్షణమే తెలంగాణ సారథిలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, డిమాండ్ చేశారు. హైదరాబాదులోని బీసీ భవన్ లో తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 20 వ తేదీన నిర్వహించ తలపెట్టిన చలో హైదరాబాద్, కళాకారుల పోరు దీక్ష వాల్ పోస్టర్ ను తెలంగాణ ఉద్యమ కళాకారుల తో కలిసి జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమం కేవలం కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలతోనే పల్లె పల్లెకు విస్తరించిందని, కళాకారుల త్యాగాలతో వచ్చిన తెలంగాణలో కళాకారులను ఆదుకోవలసిన ప్రభుత్వాలు ఆదుకోకపోవడంతో వందలాదిమంది కళాకారుల జీవితాలు రోడ్డున పడ్డాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో కళాకారులకు అన్యాయం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా తమకు న్యాయం జరుగుతాదని ఆశించిన కళాకారులకు నేడు నిరాశే మిగిలిందని కళాకారులకు తెలంగాణ సారథిలో ఉద్యోగాలు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉన్నప్పటికీ తన బాధ్యతను విస్మరిస్తుందని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావులో తక్షణమే జోక్యం చేసుకొని నిరుద్యోగ కళాకారులకు ఆదుకోవాలని లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని




జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం వ్యవస్థాపకులు అనుమోజు వెంకటేశం మాట్లాడుతూ కళాకారుల హక్కుల కోసం ఈనెల 20వ తేదీన హైదరాబాదులోని ఇంద్ర పార్క్ వద్ద ఉదయం 10 గంటలకు కళాకారుల ఊరు పోరు దీక్ష చేపట్టామని ఈ ఆందోళన కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ కళాకారులు హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జువాజి ప్రవీణ్, కొండ్ర కుమార్, హైమత్, పి రమేష్, కొత్త నరసింహస్వామి, గూడూరు భాస్కర్, బండి గారు రాజు, వెంకన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు .



రహ్మత్‌నగర్.. వెడ్డరలకు ఆరాధ్యదైవంగా వెలుగొందుతున్న వడ్డె ఓబన్న 219వ జయంతిని పురస్కరించుకొని ఎస్పీఆర్‌హిల్స్ కూడలిలో గల ఓబన్న విగ్రహం వద్ద సంబురాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ వడ్డెర సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన జయంతి వేడుకల్లో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వల్లాల నవీన్ యాదవ్, వడ్డెర ఎంబీసీ చైర్మెన్ జల్పల్లి జైపాల్ ముఖ్యఅతిథులుగా హాజరై ఓబన్న విగ్రహానికి పూల మాలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్ష్యులు వేముల యాదయ్య, చైర్మెన్ దేరెంగులు నర్సింహా, కమిటీ సభ్యులు గొలుసుల ఎల్లయ్య, వేముల వెంకటేష్ , ముద్దంగుల బుచ్చయ్య, పెద్ద సంఖ్యలో వడ్డెర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# భరత్ నగర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

### ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతుల ప్రధానం

### సేవా కార్యక్రమాలలో బీఆర్ఎస్ నాయకులు ముందంజ : మర్రి మమతా రాజశేఖర్ రెడ్డి







మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : సామాజిక సేవా కార్యక్రమాలలో బీఆర్ఎస్ నాయకులు ఎల్లవేళలా ముందంజలో ఉంటారని మల్కా జిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమ ణి మర్రి మమతారెడ్డి అన్నారు. సంక్రాంతి సంబురాలలో సోమవారం బీఆర్ఎస్ సీని యర్ నేత వంశీ ముదిరాజ్ ఆధ్వర్యంలో మౌలాలి డివిజన్ భరత్ నగర్ లో ముగ్గుల పోటీలకు ఆమె ముఖ్య అతిథిగా హజరై విజేతలకు చీరలు పంపిణీ చేశారు. భరత్ నగర్ మహిళల అసోసియేషన్ సభ్యులు సహకారంతో నిర్వహించిన ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళల రంగవల్లికలను మమతా రాజశేఖర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భం గా చక్కటి రంగురంగులతో ముగ్గు లు వేసిన మహిళలను ఆమె అభినందించా రు. వంశీ ముదిరాజ్ ఆర్థిక సహకారంతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆడపడుచు లతో పాటుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న 200 మంది మహిళలకు చీరలను పంపిణీ చేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వాహకుడు,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంశీ ముదిరాజ్, ఆదినారాయ ణ, సంతోష్ గుప్తా, దుర్గేష్, సునందరావు, కిర ణ్ కుమార్, మదన్ మూర్తి, మారుతీ ప్రసాద్, స్వామి, పింటూ, కృష్ణ, చక్రి, ఉష, అన్నమ్మ, రాణి, విజయలక్ష్మీ, స్వరూప,ఫర్వీన్ బేగం, లీన,స్థానిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలి-జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలని



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి ప్రజావాణికి తరలివచ్చిన ప్రజలు అందజేసిన ఆర్జీలపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి,సమస్యలను పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలని అధికారులను సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ జి. జితేందర్‌రెడ్డి,డి.ఆర్.ఓ. వెంకటాచారిలతోకల్సి అదనపు కలెక్టర్ కదివరన్ పలని ప్రజలవద్దనుంచి ఆర్జీలను నేరుగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రజావాణి ముఖ్య ఉద్దేశ్యమన్నారు. దివ్యాంగులు,వయో వృద్దుల వాట్సాప్ నెంబర్‌ద్వారా వచ్చే ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పరిష్కరించాలని ఆయన సూచించారు. ప్రజా వాణికి మొత్తం 354 ఆర్జీలు అందాయని జిల్లా అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో పి. సాయిరాం,స్పెషల్ ఏగ్జిక్యూటీవ్ మేజిస్ట్రేట్ జ్యోతి, డి.ఈ.ఓ. ఆర్. రోహిణి, జిల్లా సంక్షేమ శాఖల అధికారులు ఆర్. కోటాజీ, ఇలియాస్ అహ్మద్,జి.ఎం.పవన్‌కుమార్, జిల్లా కలెక్టరేట్ ఏ.ఓ. విజయలక్ష్మితోపాటు వివిధ శాఖల జిల్లా అధికారులు,ఆర్జీదారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేపీహెచ్‌బీలో స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్,: స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా కేపీహెచ్‌బీ ఫోరమ్ మాల్ సర్కిల్ వద్ద కేపీహెచ్‌బీ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ప్రీతం రెడ్డి ఆధ్వర్యంలో వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరై స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని, దేశభక్తి, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం వంటి విలువలను జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ర సుధారవి, కోటేశ్వరరావు , నరేన్, కామేశ్వరరావు, హరి, చిన్న, మల్లారెడ్డి, వరలక్ష్మి, మహేందర్, కోటేశ్వరరావు (ఎంఐజీ), నరసింహులు, సులోచన, నహుస్సేన్, ప్రశాంత్, రేణుక, వనజ, లక్ష్మి, శివలీలతో పాటు బీజేపీ యువమోర్చా (బీజేవైఎం) నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివేకానందుని అడుగుజాడల్లో నడవాలి : భాస్కర్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్,ప్రతి ఒక్కరు స్వామి వివేకానంద ని అడుగుజాడల్లో నడవాలని కూకట్ పల్లి సర్కిల్ వివేకానంద నగర్ డివిజన్ కు చెందిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు భాస్కర్ రెడ్డి తెలిపారు. సోమవారం వివేకానందుని జయంతిని పురస్కరించుకొని వివేకానంద నగర్ కాలనీలోని ప్రధాన రహదారిలో ఉన్న వివేకానంద స్వామి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో స్థానిక నేతలు కాలనీ వాసులు విజయభాస్కర్ రెడ్డి ,చంద్రారెడ్డి ,వెంకటేశ్వర రెడ్డి , నరసయ్య , సూర్యప్రకాశ్రావు తదితరులు పాల్గొన్నారు

## సంక్రాంతి పండుగ వేళ ప్రాణాంతకంగా మారుతున్న చైనా మాంజా

### కొండూరి కోటిబాబు





కూకట్ పల్లి మేజర్ న్యూస్, సంక్రాంతి పండుగ వేళ ప్రాణాం తకంగా మారుతున్న చైనా మాంజాపై నిషేధం విధించాలంటూ హైకోర్టు అడ్వకేట్ కొండూరి కోటిబాబు ఆవేదన వ్యక్తం చేశారు. చైనా మాంజాల కారణంగా అమాయకులు, చిన్నారులు ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో, దీనిపై సమాజం అప్రమత్తం కావాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్ననాటి దేశీ పతంగి సంస్కృతి మరియు నేటి కృత్రిమ, రసాయనాలతో తయారైన మాంజాల మధ్య తేడాను హృద్యంగా వివరించారు. గాజు పెంకులు, రసాయనాలతో తయారైన చైనా మాంజా యమపాశంలా మారి, గొంతులు కోసి, కుటుంబాలను అంధకారంలోకి నెట్టేస్తోందని కవితలో ఆవేదన వ్యక్తం చేశారు. లాభాల కోసం అక్రమంగా సరిహద్దులు దాటి వస్తున్న చైనా మాంజాలు పండుగ సంబరాలను విషాదంగా మారుస్తున్నాయని, బోసినవ్వులు, నుదుటి కుంకుమలు లాక్కుంటున్నాయని ఆయన హెచ్చరించారు. పండుగ మజాలో ప్రాణనష్టం జరుగుతున్నా బాధ్యత లేకుండా వ్యవహరించడం సమాజానికి తగదని పేర్కొన్నారు.చైనా మాంజాలపై కఠిన నిషేధంతో పాటు, దేశీ పతంగి సంస్కృతిని ప్రోత్సహించాలని, ప్రజలు స్వచ్ఛందంగా ప్రాణాంతక మాంజాలను దూరం పెట్టాలని కొండూరి కోటిబాబు విజ్ఞప్తి చేశారు.

## మాదాపూర్ సైబర్ గేట్ వద్ద కుంగిన రోడ్డు

### ప్రత్యామ్నాయ మార్గాలు చూపిన పోలీసులు





రాయదుర్గం,మేజర్ న్యూస్ : మాదాపూర్ సైబర్ గేట్ వద్ద రోడ్డు కుంగిపోవడం తో ఐకియా నుంచి సైబర్ టవర్స్, జేఎన్‌టీయూ వైపు వెళ్లే వాహన రాకపోకల్లో రద్దీ ఏర్పడింది. ఈ నేపథ్యంలో సంబంధిత విభాగాలు మరమ్మతు పనులు చేపట్టగా, ట్రాఫిక్ సజావుగా కొనసాగేందుకు మాదాపూర్ ట్రాఫిక్ పోలీసులు తాత్కాలికంగా ప్రత్యామ్నాయ మార్గాలు సూచిస్తున్నారు.రానున్న ఐదు రోజుల పాటు ఐకియా నుంచి సైబర్ టవర్స్, జేఎన్‌టీయూ వైపు వెళ్లే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలు లేదా సూచించిన డైవర్షన్‌ను అనుసరించాలని పోలీసులు సూచించారు.డైవర్షన్‌లో భాగంగా ఐకియా నుంచి వచ్చే వాహనాలను లెమన్ ట్రీ హెూటల్, రాయదుర్గం మెట్రో స్టేషన్ వద్ద ఎడమ వైపు మళ్లిస్తారు. టెక్ మహీంద్రా--సీఐఐ జంక్షన్ మార్గం గా సైబర్ టవర్స్ వైపు పంపిస్తున్నారు. అక్కడి నుంచి సాధారణ మార్గంలో జేఎన్‌టీయూ వైపు వెళ్లవచ్చని తెలిపారు.

## వనస్థలిపురం పోస్టాఫీస్‌కు వాటర్ ఫిల్టర్ వితరణ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃస్వర్గీయ కనకంటి అభిలాష్ జ్ఞాపకార్థం వారి తండ్రి కనకంటి రమేష్ సోమవారం వనస్థలిపురం పోస్టాపీస్‌కు వాటర్ ఫిల్టర్‌ను బహుకరించారు. తంతి తపాల కార్యాలయంలో ఉద్యోగులు, సిబ్బంది, ప్రజల సౌకర్యార్థం వాటర్ ఫిల్టర్ అందజేసినట్లు ఈ సందర్భంగా రమేష్ తెలిపారు. కార్యక్రమంలో పోస్ట ఆఫీస సిబ్బంది, కనకంటి వీరప్ప, భూషణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కియా ఇండియా ఈరోజు ప్రోస్పెరా కియా



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: కొత్త తరం ఎస్ యువి కొనుగోలుదారుల కోసం రూపొందించిన ఆల్-న్యూ కియా సెల్టోస్, ఈ బ్రాండ్ న్యూ సెల్టోస్ ను తెలంగాణ ప్రభుత్వ రవాణా శాఖ గౌరవ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారు, ప్రోస్పెరా కియా మేనేజింగ్ డైరెక్టర్ సిరాజుద్దీన్ బాబు ఖాన్, వైబ్రేంట్ మొబిలిటీ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ బషీరుద్దీన్ బాబు ఖాన్ గారితో కలిసి ఆవిష్కరించారు.లి డిజైన్, స్థలం, భద్రత మరియు సాంకేతికతలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతూ మిడ్‌సైజ్ ఎస్ యువి విభాగంలో బెంచ్‌మార్క్‌ను తిరిగి నిర్వచిస్తోంది. ఇండియా-ఫస్ట్ గ్లోబల్ ఖ3 ప్లాట్‌ఫాం -- మెరుగైన భద్రత మరియు డ్రైవింగ్ రిఫైన్‌మెంట్ అధునాతన భద్రత �д ఇంటెలిజెంట్ డ్రైవ్: ఎడాస్ లెవల్ 2తో 21 ఆటోనమస్ ఫీచర్లు, అలాగే బలమైన 24 స్టాండర్డ్ సేఫ్టీ ప్యాక్. కియా గ్లోబల్ ఖ3 ప్లాట్‌ఫాంపై (ఇండియాలో తొలిసారి) నిర్మితమైన ఆల్-న్యూ కియా సెల్టోస్, పరిమాణం, నైపుణ్యం మరియు సామర్థ్యంలో స్పష్టమైన అభివృద్ధిని ప్రతిబింబిస్తుంది. 4,460 మిమీ పొడవు, 1,830 మిమీ వెడల్పు, 2,690 మిమీ వీల్‌బేస్‌తో మెరుగైన రోడ్ ప్రెజెన్స్, విశాలమైన కేబిన్, స్థిరమైన రైడ్‌ను అందిస్తూ మిడ్-ాఖఒ విభాగంలో తన బెంచ్‌మార్క్ స్థానాన్ని మరింత బలపరుస్తోంది. ఈ సందర్భంగా కియా ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (సేల్స్ д మార్కెటింగ్) అతుల్ సూద్ మాట్లాడుతూ, "ఆల్-న్యూ కియా సెల్టోస్ భారత మార్కెట్‌కు గ్లోబల్‌గా పోటీగల, కస్టమర్-సెంట్రిక్ ఉత్పత్తులను అందించాలన్న మా నిబద్ధతకు నిదర్శనం. మిడ్-ఎస్ యువి విభాగంలో దీర్ఘకాలంగా బెంచ్‌మార్క్‌గా ఉన్న సెల్టోస్ ఇప్పుడు మరింత బోల్డర్, బిగ్గర్ మరియు ప్రోగ్రెసివ్‌గా మారింది. డిజైన్, భద్రత మరియు టెక్నాలజీలో గణనీయమైన పురోగతితో ?10.99 లక్షలు (ఎక్స్-షోరూమ్) ప్రారంభ ధరలో బలమైన విలువను అందిస్తూ కియా బ్రాండ్ లీడర్‌షిప్‌ను మరింత బలోపేతం చేస్తుంది" అన్నారు. భద్రత ఆల్-న్యూ కియా సెల్టోస్‌లో ప్రధాన ప్రాధాన్యత. 6 ఎయిర్‌బ్యాగ్స్, యాంటీ-లాక్ బ్రేక్ సిస్టమ్ (ూదీూ), హిల్-స్టార్ట్ అసిస్ట్ కంట్రోల్ (నూజ) తదితరాలతో కూడిన 24-స్టాండర్డ్ సేఫ్టీ ప్యాకేజ్‌తో పాటు, 21 ఆటోనమస్ ఫీచర్లతో కూడిన లెవల్-2 ాూణూూ సూట్, 360-డిగ్రీ సరౌండ్ వ్యూ కెమెరా మరియు బ్లైండ్ వ్యూ మానిటర్ వంటి ఫీచర్లు ప్రయాణికుల రక్షణ మరియు డ్రైవర్ నమ్మకాన్ని మరింత బలపరుస్తాయి. కియా ఇండియ ఆధునిక అనంతపూర్ తయారీ కేంద్రంలో తయారైన ఆల్-న్యూ కియా సెల్టోస్, వేగంగా పెరుగుతున్న మిడ్-ాఖఒ విభాగంలో కియా ఉనికిని మరింత బలపరుస్తూ, భారత మార్కెట్ పట్ల సంస్థ యొక్క దీర్ఘకాలిక నిబద్ధతను మరోసారి చాటుతోంది.

## సాహెబ్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**వివేకానంద చిత్ర పటానికి నివాళ్లు అర్పించిన సామాజిక సేవకులు, ఆధ్యాపకులు, విధ్యార్థులు**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం సాహెబ్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సామాజిక సేవకులు నక్క శ్రీనివాస్ యాదవ్, పర్యావరణ ప్రేమికులు, సామాజిక కార్యకర్త భావన శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దినేష్, ఆధ్యాపక బృందం స్వామి వివేకానంద చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు.

## ఎస్.వి హైట్స్ అపార్ట్‌మెంట్స్‌లో ఉచిత వైద్య శిబిరం




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం నాగోల్‌లోని ఎస్.వి హైట్స్ అపార్ట్‌మెంట్స్‌లో ఉచిత వైద్య శిబిరం జరిగింది. ఈ శిబిరంలో సుమారు 90 ఫ్లాట్లకు చెందిన 220 మంది నివాసితులు వైద్య సేవలు పొందారు. కార్యక్రమానికి కార్పోరేటర్ చింతల అరుణ సురేందర్‌యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై నిర్వాహక బృందాన్ని అభినందించారు. ఈ శిబిరంలో ప్రముఖ గైనకాలజిస్ట్, సైకాలజిస్ట్, ఫిజియాలజిస్ట్ డా. వి. ఎస్. ధనశ్రీనాయుడు, సీనియర్ సైకాలజిస్ట్ అసోసియేట్ ప్రొఫెసర్ డా. వెంకట్ నోముల, సైకాలజిస్ట్ శ్రీ మతి విదేహి దలాల్, సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిషియన్ డా. మార్కండేయులు, ఫ్యామిలీ ఫిజీషియన్ ఆ. అన్వేష్, గైనకాలజిస్ట్ డా. అక్షిత తుమ్ము, నేత్ర వైద్య నిపుణులు డా. ప్రసన్న పాల్గొని వైద్య సేవలు అందజేశారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా డా. మార్కండేయులు రక్తదానం, పచ్చని పర్యావరణంపై ప్రసంగించారు. డా. ధనశ్రీ నాయుడు మానసిక శ్రేయస్సుపై అవగాహన కలిగించారు. డా. వెంకట్ నోముల మానసిక ఆరోగ్యం, కౌన్సిలింగ్ అవగాహనపై వివరించారు. డా. ప్రసన్న నేత్ర సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ శిబిరం సమాజ ఆరోగ్యాభివృద్ధికి ఎంతో ఉపయోగపడిందని నిర్వాహకులు తెలిపారు.

## స్వామి వివేకానంద జయంతి, భారత జాతీయ పతాక రథం ప్రారంభం - మక్తాల జలంధర్ గౌడ్







హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో ; స్వామి వివేకానంద జయంతిని భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిపారు. రాబోయే జనవరి 26వ తేదీ గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించడానికి ముందస్తు సన్నాహకాల్లో భాగంగా, నూతనంగా కస్టమైజ్ చేయబడిన భారత జాతీయ పతాక రథన్ని ట్రయల్ రన్గా ప్రజల ముందుకు ప్రదర్శించారు. ఈ రథన్ని మహంకాళి పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ రమేష్ గౌడ్ ప్రారంభించారు. జలంధర్ గౌడ్ ఫౌండర్, మక్తలా ఫౌండేషన్ సభ్యులు ప్రదర్శించగా, దేశభక్తి భావాన్ని ప్రోత్సహించడంలో ఇది ప్రధాన ఆకర్షణగా నిలిచింది. భారత జాతీయ పతాక రథంపై సుమారు 200 మీటర్ల పొడవు గల జాతీయ పతాకాన్ని అమర్చారు. ప్రజలు సులభంగా పతాకాన్ని గౌరవంగా ప్రదర్శించడానికి, అలాగే ర్యాలీని క్రమబద్ధంగా సాగించడానికి, రథన్ని చక్రాలపై సజావుగా నడిచే విధంగా ప్రత్యేకంగా రూపొందించారు.ఈ సందర్భంగా రథం సోమసుందరం వీధిలో ర్యాలీగా ప్రదర్శన చేయబడింది. ప్రజలు, యువత, స్థానికులు మరియు ఫౌండేషన్ సభ్యులు పాల్గొని భారత జాతీయ పతాకాన్ని గౌరవంగా ప్రదర్శించారు. మహంకాళి పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ శ్రీ రమేష్ గౌడ్ స్వామి వివేకానంద గారి ఆదర్శాలు యువతలో దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. జలంధర్ గౌడ్ మాట్లాడుతూ వివేకానంద గారు చూపిన మార్గం బలమైన, ఐక్య భారతదేశ నిర్మాణానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం మన రాజ్యాంగ విలువలను గుర్తు చేసుకునే పవిత్ర దినమని, ఈ వేడుకలను శాంతియుతంగా, క్రమబద్ధంగా నిర్వహించడానికి ప్రజలంతా సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మక్తల ఫౌండేషన్ సభ్యులు, జె. ప్రకాష్,బి. ఆంజనేయులు, కే. వేణు, ఎం. శ్రావణ్, యన్.హరి, జే .భాస్కర్, జె .సుబ్రమణ్యం, ప్రసన్న, అభిలాష్, డి. ప్రకాష్, శ్రీనివాసులు, ఎన్ వేణు మరియు తదితరులు పాల్గొన్నారు.

## తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల పక్షానే నిలుస్తుంది : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**భూములు అమ్మి ఖజానా నింపే ఆలోచన మా ప్రభుత్వానికి లేదు**

**నూతనంగా నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవనానికి శంకుస్థాపన**



కూకట్‌పల్లి మేజర్ న్యూస్: తమ ప్రభుత్వం పేదల భూములకు పూర్తి రక్షణ కల్పించే దిశగా చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. డబ్బే ప్రభుత్వానికి ప్రాధాన్యం కాదని, భూములు అమ్మి ఖజానా నింపే ఆలోచన తమ ప్రభుత్వానికి లేదని ఆయన తేల్చి చెప్పారు. కూకట్‌పల్లిలో నూతనంగా నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవనానికి సోమవారం శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అవుటర్ రింగ్ రోడ్ పరిధిలో ప్రస్తుతం 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేస్తున్నాయని తెలిపారు. వాటిని 12 క్లస్టర్లుగా విభజించి, ఆధునిక సౌకర్యాలతో కూడిన ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలుగా అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు.ఈ కార్యాలయాల నిర్మాణానికి ప్రముఖ నిర్మాణ సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని మంత్రి ప్రశంసించారు. ప్రజలకు రిజిస్ట్రేషన్ సేవలు వేగవంతంగా, పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వ అవసరాల కోసం ఎక్కడైనా భూములు తీసుకోవాల్సి వస్తే, బాధితులకు కేవలం పరిహారం మాత్రమే కాకుండా ఇళ్ల నిర్మాణం కూడా చేసి ఇస్తామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల పక్షానే నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీలు మహేందర్ రెడ్డి, నవీన్ రావ్,తో పాటు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




## సోనాలిక ట్రాక్టర్లకు 30 ఏళ్లు

కొండాపూర్ మేజర్ న్యూస్ : హొషియార్‌పూర్‌లో 1996లో స్థాపించబడిన సోనాలికా ట్రాక్టర్లు, భారతీయ వ్యవసాయ రంగంలో విశ్వసనీయతకు మైలురాయి సాధించింది. స్థాపకులు శ్రీ ఎల్.డి. మిట్టల్, కుమారులు డాక్టర్ ఎ.ఎస్. మిట్టల్, డాక్టర్ దీపక్ మిట్టల్ నేతృత్వంలో రైతుల అవసరాలకు ప్రత్యేకంగా అనుకూలమైన, శక్తివంతమైన ట్రాక్టర్లను అందిస్తూ 30 సంవత్సరాలుగా విజయవంతంగా ముందుకు సాగుతోంది.సోనాలికా, భారత్‌లో నెం.1 ట్రాక్టర్ ఎగుమతి బ్రాండ్‌గా ఏడేళ్లుగా కొనసాగుతూ, 150కి

# ప్రజా ఆరోగ్యం విషయంలో జిమ్‌లది ప్రధాన పాత్ర

## సెలబ్రిటి స్ట్రైత్ జిమ్ ప్రారంభోత్సవంలో జక్కిడి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃనేటి యువత ఉద్యోగాల కోసం ప్రభుత్వంపై ఆధారపడకుండా స్వయం ఉపాధి ఎంచుకోవడం అభినందనీయమని టి పిసిసి ప్రతినిధి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ సూర్యోదయ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన సెలబ్రిటి స్ట్రైత్ జిమ్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నేటి యాంత్రిక జీవితంలో ప్రజా ఆరోగ్యం సంక్షమం విషయంలో జిమ్‌లు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయన్నారు. వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలని నిర్వాహకులకు సూచించారు. జిమ్ ఏర్పాటు చేసిన నిర్వాహకులను జక్కిడి అభినందించారు. ఈ కార్యక్రమంలో సెలబ్రిటి స్ట్రైత్ జిమ్ నిర్వాహకులు, యువజన కాంగ్రెస్ నాయకులు జక్కిడి సత్యతేజ్‌రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు శ్యామల్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, బాలరాజు, గంట శ్రావణ్, జాని, జకీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన వంటలకు సిద్ధు జొన్నలగడ్డ ఫ్రీడమ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ భాగస్వామ్యం

మాదాపూర్ మేజర్ న్యూస్ : తెలుగు కుటుంబాలు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుని ఆరోగ్యవంతమైన జీవనశైలి అలవర్చుకోవాలనే లక్ష్యంతో ప్రముఖ వంట నూనె బ్రాండ్ ఫ్రీడమ్ రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్, తెలుగు సినీ వర్ధమాన నటుడు సిద్ధు జొన్నలగడ్డ తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. "డీజే టిల్లు", "టిల్లు స్క్వేరు వంటి సినిమాలతో యువతలో విశేషమైన అభిమానాన్ని సంపాదించిన సిద్ధు, ఈ భాగస్వామ్యం ద్వారా ఆరోగ్యకరమైన వంట అలవాట్లను ప్రోత్సహించనున్నారు. ప్రతి ఇంటి వంటగదిలో ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ ఒప్పందం కుదిరింది.తెలుగు మార్కెట్‌లో సిద్ధు జొన్నలగడ్డకు ఉన్న విశ్వాసం, అభిమానాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ భాగస్వామ్యం ఫ్రీడమ్ బ్రాండ్‌కు మరింత బలం చేకూర్చనుంది. ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్‌తో సిద్ధు అనుబంధం ద్వారా, తెలుగు రాష్ట్రాల్లోని వినియోగదారులతో బ్రాండ్ మరింత సన్నిహిత సంబంధాన్ని ఏర్పరుచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రచార కార్యక్రమాల్లో భాగంగా సిద్ధు టెలివిజన్, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు మరియు ఇతర మాధ్యమాల్లో ఫ్రీడమ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ ప్రచారాల్లో పాల్గొననున్నారు.ఈ సందర్భంగా జెమిని ఎడిబుల్స్ అండ్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ సేల్స్ ఁ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ పి. చంద్రశేఖర



రెడ్డి మాట్లాడుతూ, "సిద్ధు జొన్నలగడ్డను ఫ్రీడమ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ కుటుంబంలోకి స్వాగతించడం మాకు ఎంతో ఆనందంగా ఉంది. తక్కువ నూనెతో ఎక్కువ వంట చేయడానికి సహాయపడే మా ఉత్పత్తి ద్వారా ఆరోగ్యం, రుచి రెండింటినీ అందిస్తున్నాం. ఈ భాగస్వామ్యం ద్వారా తెలుగు కుటుంబాల్లో అపరాధభావం లేని ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై చర్చలు పెరుగుతాయని ఆశిస్తున్నాం. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో బ్రాండ్ విస్తరణకు ఇది దోహదపడుతుంది" అని తెలిపారు.

# సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుకు అడ్వకేట్ల పూర్తి మద్దతు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు శ్రీ పవన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ సిటీ సివిల్ మరియు క్రిమినల్ కోర్ట్స్ బార్ అసోసియేషన్ అడ్వకేట్లు సమావేశమై, సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు ఉద్యమానికి తమ పూర్తి మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు అడ్వకేట్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 17 న జరగబోయే శాంతి ర్యాలీలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి ఎంజీ రోడ్ గాంధీ విగ్రహం వరకు బార్ అసోసియేషన్ తరుపున అడ్వకేట్లు పాల్గొంటారని వెల్లడించారు. అలాగే ఉద్యమానికి బార్ అసోసియేషన్ అధ్యక్షులు అడ్వకేట్ రాజశేఖర్ రెడ్డి ఉపాధ్యక్షుడు మల్లికార్జున్ సహాయ కార్యదర్శి టి. వినోద్ కుమార్ మరియు సహచర అసోసియేషన్ సభ్యులు అందరూ ఏకగ్రీవంగా పూర్తి మద్దతు ప్రకటించారు. పవన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఈ ఉద్యమానికి అడ్వకేట్ల సహకారం అత్యంత కీలకమని పేర్కొన్నారు. అడ్వకేట్ల మద్దతు ఉద్యమానికి బలాన్ని, విశ్వసనీయతను మరియు చట్టబద్ధతను కల్పిస్తుందని వారు అభిప్రాయపడ్డారు. సమితి ప్రధాన కార్యదర్శి బాలరాజ్ యాదవ్, ఉపాధ్యక్షులు బాబూరావు, శైలేందర్, కార్యదర్శులు శ్రీకాంత్ రెడ్డి, సాగర్, జగదీష్ గౌడ్ పాల్గొన్నారు.

# సంక్రాంతి ముగ్గుల సంబరాలు అద్భుతం

### బీజేపీ నాయకుడు అంబాల రాజేశ్వర రావు

### ముఖ్య అతిథిగా మేకల సారంగపాణి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ సీతాఫలమండి డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి సంక్రాంతి ముగ్గుల పోటీ ఆహ్లాదకరంగా ఆనందంగా జరిగిందని, బీజేపీ మాజీ ఉపాధ్యక్షులు రాచమల్ల కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు కనికట్ల హరి, మాజీ అధ్యక్షులు అంబాల రాజేశ్వర రావు అన్నారు. అన్ని వర్గాల ప్రజలు సంక్రాంతి పండుగను ముగ్గుల పోటీలతో కొత్త పిండి వంటకాలతో పతంగుల సందడితో ఆనందంగా జరుపుకుంటున్నారని కనకట్ల హరి, అంబాల రాజు అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి మాట్లాడుతూ మహిళలలో మహాశక్తివంతమైన కలలు చాటుకునే పెద్ద పండుగ సంక్రాంతి ముగ్గుల పండుగని ఎంతో చక్కగా ముగ్గులు వేసి వారి ప్రతిభను చాటుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ కార్పొరేటర్ మేకల కీర్తి హర్ష కిరణ్, డివిజన్ అధ్యక్షుడు ఇ.వి. నరేష్, కుమారస్వామి, నాగరాణి, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానందుడికి నివాళులు



హయత్ నగర్, మేజర్ న్యూస్: యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద జయంతిని హయత్‌నగర్ జడ్పీహెచ్‌ఎస్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హాజరై స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉగాది ఎల్లప్ప, డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎర్రవెలి సత్యనారాయణ, నాయకులు బొడ్డుపల్లి జనార్ధన్, ఇట్టబోయిన నర్సింహా, శక్తి సింగ్, బాలు నాయక్, అరుణ్, డివిజన్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఎర్ర శ్రీనివాస్, బీజేవైఎం సీనియర్ నాయకులు ఎర్ర ప్రేమ్, బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు అఖిలేష్, నాయకులు భరత్, అభిలాష్, నరేష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్జీఓస్‌కాలనీలో 3 కె రన్

### హాజరైన కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షులు కుండే గణేష్, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃస్వామి వివేకానంద జయంతి సందర్భంగా బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీఓస్‌కాలనీ స్వామి వివేకానంద విగ్రహం వద్ద స్వామి వివేకానంద క్రాంతి సంఘ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 3 కె రన్ ( యవత కోసం పరుగు – దేశం కోసం పరుగు ) కార్యక్రమానికి బిజెపి యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కుండే గణేష్, రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, బిజెపి డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రావులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలో అత్యంత గొప్ప సాధువు, తత్వవేత్త స్వామి వివేకానంద అన్నారు. భారత దేశం యొక్క ఆధ్యాత్మికత –అధారిత సంస్కృతి, బలమైన చరిత్రపై వారి ప్రసిద్ద ప్రసంగం అమెరికన్ల నుండి, ముఖ్యంగా మేధావి వర్గం నుండి ప్రశంసలను అందుకుందన్నారు. వివేకానంద బలమైన వ్యక్తిత్వం, సైన్స్, వేదాంతాలలో అపారమైన జ్ఞానం, మావన, జంతు జీవితం పట్ల సానుభూతి, శాంతి, మానవత్వం యొక్క జ్యోతిగా స్వామి వివేకానంద నిజమైన కర్మయోగి అన్నారు. స్వామి వివేకానందను నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని దేశ అభ్యున్నతి, శాంతి, సహనం తో కూడిన సమాజం కోసం ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా కార్పోరేటర్ పేర్కొన్నారు.

# గుండగోని భరత్ గౌడ్ బీజేపీ జిల్లా అధ్యక్షులు




సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గం బౌద్ధనగర్ డివిజన్ న్యూ అశోక్ నగర్‌లో బీజేపీ నాయకురాలు కంటెస్టెడ్ కార్పొరేటర్ మేకల కీర్తి హర్ష కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి మహంకాళి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు గుడ్డగాని భరత్ గౌడ్ మాట్లాడుతూ భారతదేశంలో మహిళలను అన్ని రంగాలలో ముందుకు తీసుకుపోవడమే ప్రధాన మంత్రి నరేంద్రమోడీ లక్ష్యమని అన్నారు. ఈ రోజు ఈ ముగ్గుల పోటీలో చాలా చక్కటి ముగ్గులు వేసి దేశభక్తిని దైవభక్తిని చాటే విధంగా ముగ్గులు వేయడం చాలా సంతోషమని మేకల కీర్తి హర్ష కిరణ్ భరత్ గౌడ్ అన్నారు. అనంతరం పోటీలో గెలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. మేకల కీర్తి హర్షకిరణ్ మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ద్వారా అనేకమందికి ఉపాధి అవకాశాలు కల్పించానని, భవిష్యత్తులో వారిని అన్ని విధాలుగా ఆదుకుంటానని కార్యకర్తలే నా బలమని నరేంద్రమోడీ కిషన్ రెడ్డి నాయకత్వంలో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని రాజకీయంగా మీ తోడు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మేకల సారంగపాణి, రాచమల్ల కృష్ణమూర్తి, కనకట్ల హరి, కందటి నాగేశ్వర్ రెడ్డి, శోభ, భాగ్యమ్మ, ఇ.వి. నరేష్, వనమాల శ్రీనివాస్, బైరి సురేష్, అరవింద్, సతీష రాజు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం 2026 క్యాలెండర్‌ను భరత్ గౌడ్ ఆవిష్కరించారు.

# భక్త మార్కండేయ పద్మశాలి సంఘం నూతన కార్యాలయ ప్రారంభోత్సవం



▶▶ 2026 నూతన కాలమాని ఆవిష్కరణ

▶▶ పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలి : కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : పద్మశాలీలు ఎంతో ఐకమత్యంతో వుంటారని, ఇదే స్ఫూర్తితో పరస్పరం సహకరించుకుంటూ, సమాజంలో ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రాణిం చాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి సూచించారు. సోమవారం శివా నగర్ కాలనీలో గల 'భక్త మార్కండేయ పద్మశాలి సంఘం'( సైనికపురి) రిజిస్ట్రేషన్ నం. 1511/15 గల నూతన కార్యాలయ భవన ప్రారంభోత్సవం, నూతన సంవత్సర (2026) క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమా నికి ఆమె ముఖ్య అతిథిగా హాజరైనారు. సంఘ అధ్యక్షుడు ఇరుకుల్ల శ్రీనివాస్ అధ్య క్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి మాట్లాడుతూ, పద్మశా లీలు సమాజంలో అందరితో ఆప్యాయంగా ఉంటూ అవినాభావ సంబంధాలు కలిగి ఉం టారని తెలిపారు. నేను కూడా మీ అందరికీ అన్ని వేళలా అందుబాటులో ఉండి కులసోదరుల సంక్షేమానికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తానని స్పష్టం చేశారు. సంఘం అభివృద్ధికి మీరంతా గత 10 సంవ త్సరాలుగా నిర్విఘ్నంగా సేవలందిస్తున్నార ని కొనియాడారు. ప్రస్తుత నూతన కార్యాలయ భవనం నిర్మాణ కూడా మీ కృషి ఫలితమేనని అభినందించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పిట్టల శ్రీనివాస్ మాట్లాడుతూ మన పద్మశాలి వంశము అతిపురాతనమైన ఋషి వంశమని, మన పద్మశాలీలను 'పద్మ బ్రాహ్మణములు' గా కీర్తిస్తుంటారని తెలిపా రు. సంఘం పూర్వ ప్రధాన కార్యదర్శి, అఖిల భారత పద్మశాలి సంఘం ముఖ్య సలహా దారు, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం బొద్దున బాపూజీ మాట్లాడుతూ భక్త మార్కం డేయ పద్మశాలి సంఘం అధ్యక్షులు ఇరుకుల్ల శ్రీనివాస్ గత 10 సంవత్సరాలుగా సంఘం అభివృద్ధికి, నిస్వార్థంగా, నిష్పక్షపాతంగా , నిజాయితీగా సేవలందిస్తున్నారని తెలిపారు ఈ సంఘాభివృద్ధికి ముఖ్యకారకులు, నేటి ఈ కొత్త కార్యాలయం అందుబాటులో తేవ డానికి ఆయన కృషిఫలితమేనన్నారు. ఈ కార్యక్రమంలో వనమాల శంకర్, ఉపాధ్య క్షులు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం, సాయిని అమృత వ్యవస్థాపక అధ్యక్షులు- బోడుప్పల్ పద్మశాలి సంఘం, ధర్నా మల్ల య్య అధ్యక్షులు కాప్రా పద్మశాలి సంఘంతో పాటు వివిధ సంఘాల అధ్యక్షుడు, గుండు విఠల్, మేకల చెట్టప్ప, బొద్దుల దశరథ్, కారం పురి వెంకటేశ్వర్లు, పిట్టల భాస్కర్, మామిడా ల కవితతో పాటు140 మంది సంఘం సభ్య లు పాల్గొన్నారు. కార్యక్రమ అనంతరం పిట్ట ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో భోజన సదుపా యం కల్పించారు. బొద్దుల ఉపేందర్ వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది

# ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్



మల్కాజిగిరి,మేజర్ న్యూస్ : ప్రజావాణిలో ప్రజల నుంచి అందిన వివిధ ఫిర్యాదులను ఆయా విభాగాల అధికారులు పరిశీలించి, వాటి పరిష్కరానికి చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి జోనల్ కమిషన ర్ సంచిత్ గంగ్వార్ ఐఏఎస్ సూచించారు. సోమ వారం మల్కాజిగిరి జోనల్ కార్యాల యంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని, ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాజిగిరి జోనల్ పరిధిలో మొత్తం 17 ఫిర్యాదుల స్వీకరించామని చెప్పారు. ఇందులో ఇంజనీరింగ్ విభాగానికి సంబందించినవి -6, టౌన్ ప్లానింగ్ -10, ఎంటమాలజి విభాగం -1 ఫిర్యాదులు వచ్చాయని తెలి పారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి సర్కిల్ డీసీ జకియా సుల్తానా, మౌలాలి సర్కిల్ డీసీ బి. గోపాల్ రావు, ఏఎంసీ బి. దయానంద్, మల్కాజిగిరి సర్కిల్, డీపీఓ బి.మల్లికార్జున్, ఏఎంఓహెచ్ డాక్టర్ మంజుల, మేనేజర్ యుబిడి పి. మహేశ్వరి, వెటర్నరీ అధికారి డాక్టర్ గోపాల్ మహాజన్, ఏఈ డి. వనజ ఈఈ ఆర్.లక్ష్మణ్, డీఈ.ఈ.లౌక్య, ఎస్ఎస్ శ్రీనివాస్, ఏసీపీ వీ.బీ.శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నెక్సస్ హైదరాబాద్ మాల్‌లో 'ఎక్స్‌ట్రీమ్ రియాలిటీ'కు సందడి కొనసాగింపు




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : కూకట్‌పల్లి నెక్సస్ హైదరాబాద్ మాల్‌లో ప్రారంభమైన అత్యాధునిక టెక్-ప్లే అనుభవం 'ఎక్స్‌ట్రీమ్ రియాలిటీ' సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. డిసెంబర్ 12, 2025న ప్రారంభమైన ఈ ప్రత్యేక అనుభూతి కార్యక్రమం, ప్రజల ఆదరణతో ఇప్పుడు జనవరి 18, 2026 వరకు కొనసాగనుంది. పండుగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా రూపొందించిన ఈ కార్యక్రమం, వినూత్న సాంకేతికతతో వినోదాన్ని మేళవించి మాల్‌కు భారీగా సందర్శకులను ఆకర్షిస్తోంది చైనాలో నుంచి దిగుమతి చేసిన ఏడు ఇంటరాక్టివ్ గేమింగ్ ఆకర్షణలతో 'ఎక్స్‌ట్రీమ్ రియాలిటీ' ప్రత్యేకంగా రూపొందించారు. డిజిటల్ ఆర్ట్, మోషన్ సెన్సార్ టెక్నాలజీ, వర్చువల్ రియాలిటీ సమ్మేళనంతో చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరికీ మరిచిపోలేని అనుభూతిని అందిస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా పండుగల కాలంలో వినోదంతో పాటు సాంకేతిక నవీనతను అనుభవించే అవకాశాన్ని నెక్సస్ హైదరాబాద్ మాల్ కల్పిస్తోంది. ఈ జోన్‌లో హైపర్ గ్రిడ్ అనే వేగం, చురుకుదనం పరీక్షించే గేమ్, వర్చువల్ ప్రపంచంలో ఎగిరే అనుభూతినిచ్చే ప్యారాగ్లైడింగ్, శరీర కదలికలతో ప్రతిచర్యను పరీక్షించే హోల్ ఇన్ ద వాల్, 360 డిగ్రీల డిజిటల్ ప్రపంచంలోకి తీసుకెళ్లే ఇమర్సివ్ రూమ్, వెలుగులు డిజిటల్ డిజైన్లతో అలరించే టన్నెల్, అలాగే సంగీతంతో మేళవించిన బీట్ సేబర్ వీఆర్ వంటి ఆకర్షణలు ప్రధానంగా నిలుస్తున్నాయి. ఈ సందర్భంగా నెక్సస్ హైదరాబాద్ మాల్ ప్రతినిధులు మాట్లాడుతూ, కుటుంబాలు, యువత, టెక్నాలజీ ప్రేమికుల కోసం ప్రత్యేకంగా 'ఎక్స్‌ట్రీమ్ రియాలిటీ'ని రూపొందించామని తెలిపారు. టికెట్ ఆధారంగా ప్రవేశం కలిగిన ఈ అనుభూతి కార్యక్రమం జనవరి 18, 2026 వరకు కొనసాగనుండగా, వినోదం, ఆవిష్కరణ, దృశ్య వైభవం కలిసిన ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# ఆస్ట్రేలియా గడ్డపై విరిసిన తెలుగు నృత్య కుసుమం సిద్ధిశ్రీ

రవీంద్ర భారతిలో సిద్ధిశ్రీ అరంగేట్ర ప్రదర్శన



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 12 : మెల్‌బోర్న్ నగరంలో జన్మించిన సిద్ధి శ్రీ కంకిపాటి, భారతీయ సనాతన ధర్మంపై ఉన్న గౌరవంతో చిన్నతనం నుండే శాస్త్రీయ నృత్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపారు. తల్లిదండ్రుల ప్రోత్సాహమే ఊపిరిగా, ఆస్ట్రేలియాలోని 'ప్రకల్ప సంస్కృతి' సంస్థలో చేరి ప్రసిద్ధ నాట్య గురువు శ్యాం శశిధరన్ వద్ద శిక్షణ ప్రారంభించి కూచిపూడి నృత్యంలో కఠోర సాధన చేసి సిద్ధి శ్రీ కంకిపాటి అరంగేట్ర ప్రదర్శన

ప్రకల్ప సంస్కృతి నిర్వహణలో తిరుమల కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, రాగ సప్తస్వరం సాంస్కృతిక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ప్రభుత్వ సలహాదారు మల్లికార్జునరావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాశ్చాత్య దేశంలో ఉంటూనే తెలుగు రాష్ట్రాల ప్రతిష్టాత్మక కళను అభ్యసించి, పుట్టిన గడ్డపై తన ప్రతిభను ప్రదర్శించడం అభినందనీయమన్నారు. కళాకారిణి

సిద్ధిశ్రీ ప్రయాణం ఎంతో మందికి స్ఫూర్తిదయకమన్నారు . వేల కిలోమీటర్ల దూరంలో ఉన్నా తెలుగు సంస్కృతిని గుండెల్లో నింపుకున్న సిద్ధి శ్రీ, తన అద్భుత ప్రదర్శనతో కళాభిమానులను ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో జస్టిస్ వాకిటి రామకృష్ణారెడ్డి, వాకిటి ప్రణతి, ప్రముఖ నటుడు సుమన్, సుప్రసిద్ధ గాయని శోభారాజు, నాట్య గురువు డాక్టర్ రామలింగ శాస్త్రి పాల్గొని సిద్ధిశ్రీ ను ఆశీర్వదించారు.

# అమీర్ పేటలో ఘనంగా ముగ్గుల పోటీలు



అమీర్ పేట,మేజర్ న్యూస్:అమీర్ పేట డివిజన్ పరిధిలో మహిళలకు ముగ్గుల పోటీలు ఘనంగా జరిగాయి.డివిజన్ మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, బిఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో పోటీలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ పోటీల్లో డివిజన్ పరిధిలోని వివిధ బస్తీలకు చెందిన మహిళలు పాల్గొన్నారు.రంగు రంగుల ముగ్గులను వేసి అబ్బురపరిచారు.ప్రతి ముగ్గు మహిళల్లోని సృజనాత్మకతకు,ప్రతిభకు అద్దం పట్టింది.పోటీల్లో ప్రథమ విజేతగా హితేషి గౌడ్,రెండో విజేతగా తనుశ్రీ,మూడో విజేతగా తులసి నిలిచారు.వారికి నామన శేషుకుమారి బహుమతులను ప్రదానం చేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అశోక్ యాదవ్,హన్మంత రావు,నర్సింహ,బలరాం,నారాయణరాజు, కుమార్,మల్లన్న గౌడ్,మహిళా నేతలు తదితరులున్నారు.

# ప్రేమ్ నగర్‌లో స్వామి వివేకానంద జయంతి వేడుకలు...



సోమాజిగూడ/మేజర్ న్యూస్:యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ప్రేమ్ నగర్‌లోని అంబేద్కర్ భవన్‌లో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

జాతీయ యువజన అవార్డు గ్రహీత, బస్తీ ప్రధాన కార్యదర్శి కె. భగవాన్ దాస్ మాట్లాడుతూ స్వామి వివేకానంద సూక్తులు యువతలో ఆత్మవిశ్వాసం, ధైర్యం, కార్యదీక్షను పెంపొందిస్తాయని అన్నారు. ఆయన బోధనలు యువతను శక్తివంతులుగా మార్చే విధంగా ఉండటంతో పాటు సన్మార్గంలో నడిపించే మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. యువత లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో జై జవాన్ జై కిసాన్ యువజన సంఘం నాయకులు, అంబేద్కర్ సేవా సంఘం నాయకులు మున్నా, సుధీర్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# ద్వారంపూడి నాగిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నాయీ బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు



కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో నాయీ బ్రాహ్మణ సంఘ భవన నిర్మాణ అంశంపై ఓం మణికంఠ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సభ్యులు, 130 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సుభాష్ నగర్ జనరల్ సెక్రటరీ ద్వారంపూడి నాగిరెడ్డిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంఘ భవన నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ద్వారంపూడి నాగిరెడ్డి హామీ ఇచ్చారు. నాయీ బ్రాహ్మణుల సేవలు సమాజానికి, శుభకార్యాలకు అపూర్వమని కొనియాడారు. తమ కులవృత్తిని దైవంగా భావించి ఐక్యతతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఓం మణికంఠ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు గడల వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీ వి.ఎస్.ఆర్. వెంకటేష్ నాయీ, చైర్మన్ జై రవీందర్ నాయీ, మాజీ అధ్యక్షులు ఏ. రేణయ్య, ప్రధాన కార్యదర్శి కే. పరమేష్, వర్కింగ్ అధ్యక్షులు ఎస్. రవి, ఆర్. హరికృష్ణ, ఉపాధ్యక్షులు కొత్వాల్ నరేష్ రాజు, యూత్ అధ్యక్షులు రమేష్‌తో పాటు కనకయ్య, శంకర్, రఘు, నాగరాజు, చంటి, మధు, దాసు, శ్రీను, నరేందర్, సోషల్ మీడియా బాధ్యతలు నిర్వర్తిస్తున్న పలానాటి శివకుమార్, వివిధ వార్డు అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మరియు సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సఫిల్ గూడ కట్ట మైసమ్మ గుడిని దర్శించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ నేతలు

### - గుడిని అపవిత్రం చేయటం శోచనీయం - పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి నియోజకవర్గం లోని సఫిల్ గూడ కట్ట మైసమ్మ గుడిలో మలమూత్ర విసర్జన తో అపవిత్రం చేయటం బాధాకరమని కారకుడైన నిందితు డుని కఠినంగా శిక్షించాలని విశ్వ హిందూ పరిషత్ జాతీయ మత మందిర్ ప్రముఖ్ రామరాజు కోరారు. ఈ ఆలయాన్ని సోమవారం విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ నేతలు సందర్శించారు. ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ జాతీయ మత మందిర్ ప్రముఖ్ రామరాజు మాట్లాడుతూ హిందువులందరూ తమ గుళ్లను తామే కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మన దేవుళ్ళు, దేవతలపై నమ్మకం లేని వారి వద్ద ఎలాంటి పూజా సామాగ్రినో కొనరాదని, ఎటువంటి లావాదేవీలు చేయకూడదని సూచించారు. ఇటీవల కాలం లో తెలంగాణ రాష్ట్రంలో గుళ్ళవద్ద ఇలాంటి సంఘటనలు పదే పదే జరగుతుండటం దురదృష్టకరమన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జాతీయ మఠం మందిర్ ప్రముఖ రామరాజు, బజరంగ్దళ్ రాష్ట్ర అధ్య క్షులు శ్రీకాంత్, విశ్వ హిందూ పరిషత్ మల్కా జిగిరి జిల్లా అధ్యక్షులు రామనర్సింహులు, కార్యదర్శి రజినీకాంత్, విమర్శ ప్రముఖ్ రాజిరెడ్డి, ప్రచార ప్రముఖ్ పవన్, బజరంగ్ దళ్ విభాగ్ సంయోజక్ విశాల్, జిల్లా సంయోజక్ కార్తీక్, సహ సంయోజక్ అఖిల్ సింగ్, రేవంత్, దుర్గా వాహిని సంయోజిక జీవిక తదితరులు పాల్గొన్నారు. లిపునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిహిందూ దేవాలయాల వద్ద ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం పకడ్బందీ చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. సోమవారం ఆయన, సఫిల్ గూడ శ్రీ విజయ దుర్గ కట్ట మైసమ్మ దేవాలయాన్ని సందర్శిం చారు. ఇటీవల జరిగిన దుర్ఘటనపై ఆయన స్పందించారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ తరహా దుశ్చర్యలు జరగడం అత్యంత దురదృష్టకరమని, శాంతి భద్రతలను కాపాడేందుకు అవస రమైన అన్ని చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు, ఆలయ కమిటీ సభ్యులు గౌతంనగర్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు బద్ధం పరశురాం రెడ్డి, జీకే హనుమంతరావు, రాముయాదవ్, సాయిగౌడ్, బాలకృష్ణ, సర్వేశ్ యాదవ్, వంశీ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిల ఇన్‌స్పైర్ అవార్డ్స్ అవార్డులకు ఏంపికైన జిల్లా విద్యార్థులకు ఘన సత్కారం




సిటీబ్యూరో, మేజర్‌న్యూస్ః10వ తరగతి చదువుతున్న రెహన్ రాజా దేవనా ఫౌండేషన్ బ్లైండ్ పాఠశాల, బేగంపేట్, నైతిక్ లోహియా, 10వ తరగత ఆల్‌సెంట్స్ ఉన్నత పాఠశాల గన్‌ఫౌండ్రికి చెందిన జిల్లా విద్యార్థులు జాతీయ స్థాయి ఇన్‌స్పైర్ అవార్డులకు ఏంపికతోపాటు ఆదిల్ అబ్దుల్ మాలిక్, సి.ఎం.ఆర్.హైస్కూల్, బోయిన్‌పల్లిలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి సదరన్ ఇండియా సైన్స్ ఫెయిర్‌కి ఏంపికయ్యారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఇన్‌స్పైర్స్ అవార్డుకు ఏంపికయిన విద్యార్థులకు జిల్లా అదనపు కలెక్టర్లు కదిరవన్ పలని, జి.జితేందర్‌రెడ్డి, డిఆర్‌ఓ వెంకటాచారి, డి.ఈ.ఓ. ఆర్. రోహిణిలు ప్రత్యేకంగా విద్యార్థులకు శాలువాకప్పి ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్ అవార్డులకు 18 పాఠశాలలనుంచి ఒక్కరి చొప్పున 18 మంది విద్యార్థులు పోటీలో పాల్గొన్నారని, వారిలో ఇద్దరిని ఏంపిక చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర స్తాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనకు 14 పాఠశాలలనుంచి ఒక్కరి చోప్పున 14 మంది విద్యార్థులు పాల్గొన్నారని, వాటిలో పోటీ పడగా, వారిలో ఒక్కరు జాతీయ స్థాయిలో ఏంపికయ్యారని, ఈ పోటీలు ఈనెల 7వ తేదినుంచి 9వ తేదివరకు కామారెడ్డి జిల్లాలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.ఓ. ఆర్. రోహిణి, జిల్లా సైన్స్ అధికారి ధర్మేదర్‌రావు, పాఠశాలల అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముందఅబశ్రీశ్రీస్తు సంక్రాంతి పండగ వేడుకలు



హయత్‌నగర్ న్యూస్ః హయత్‌నగర్ నారాయణ స్కూల్ ఈ ఛాంప్స్ లో సోమవారం ముందస్తు సంక్రాంతి పండగ ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేకంగా ఈ ఛాంప్స్ విభాగంలో నిర్వహించిన టీచర్స్ ట్రేనింగ్ కార్యక్రమం విజయవంతంగా జరుపుకున్నారు. ఈ సందఅబర్భంగా గంగిరెద్దులు, బసవన్నలు, రథం ముగ్గులు, సాంప్రదాయ నృత్యాలు, పతంగి పోటీలు, హరిదాసు వేషధారణలు, బోగి మంటలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల జీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం రవీంద్రబాబు, ఆర్ అండ్ డీ మహేశ్వరి, వివిధ శాఖల జోన్, కో ఆరినేటర్స్ దివ్య, భవాని, గాయత్రీ, ప్రిన్సిపాల్స్, వైస్ ప్రిన్సిపాల్స్, హెచ్ వోడీ లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రమణీయంగా ఏక చతుర్భుజం

### కూచిపూడి నృత్య రూపక ప్రదర్శన





రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 12 : చతుర్వేద పురుషోర్ధాలు, ధర్మ, అర్థ, కామ మోక్షాలను ప్రతిబందిస్తూ శ్రీనారాయణుని నాలుగు చేతుల రూపం ఉనికి యొక్క ఏకత్వ అన్వేషణ అనే శీర్షికతో సాగిన ఏక చతుర్భుజం నృత్య రూపకం ఆహుతులను ఆకట్టుకుంది. భారతీయ విద్యా భవన్ లో ప్రముఖ సాంస్కృతిక నృత్యాలయం శ్రీహిరన్మయి నృత్యాలయ సంస్థ 12వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకురాలు నృత్య గురువు ప్రియాంక భరడే తోపాటు 103 మంది కళాకారుల నృత్య ప్రదర్శనలు సన్మోమోహనపరిచాయి. ఈ సందర్భంగా కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ ఎల్ వి గంగాధర్ శాస్త్రి మాట్లాడుతూ.. యువతరాన్ని నిమగ్నం చేయడానికి శాస్త్రీయ నృత్య భాష ద్వారా భారతదేశ సాంస్కృతిక, తాత్విక మూలాలను అభినందించడానికి ఈ కార్యక్రమం వీలు కల్పిస్తుందని కొనియాడారు. సాంప్రదాయ కూచిపూడి నృత్యాలను కొనసాగించాలని సూచించారు. అనంతరం కళాకారులను అభినందించారు. కార్యక్రమంలో కేంద్ర సంగీత సాంస్కృతిక సలహా మండలి సభ్యులు డాక్టర్ ఎస్పీ భారతి, యువ పురస్కార గ్రహీత డాక్టర్ వసంత కిరణ్, తెలుగు విశ్వవిద్యాలయం అకాడమిక్ డీన్ వనజా ఉదయ్, సినీ నటుడు శ్రీనివాస్ రెడ్డి పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

## సంఘం భవన నిర్మాణ పనులు పూర్తి అయ్యేంతవరకు మిద్దె కృష్ణను మండలి అధ్యక్షులుగా కొనసాగించాలంటూ తీర్మానం



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ, మేజర్‌న్యూస్ః బేగంబజార్ చుడిబజార్‌లోని అరుంధతి సేవా మండలి కార్యవర్గం కాల పరిమితి గడువు ముగిసిపోయిన నేపథ్యంలో సంఘ భవన నిర్మాణ పనులు పూర్తి అయ్యేంతవరకు మండలి అధ్యక్షులుగా మిద్దె కృష్ణను కొనసాగించాలంటూ 26 బస్తీ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు ఏకగ్రీవంగా తగిన తీర్మానం చేశారు. ఈ మేరకు అన్ని బస్తీ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు తమ లెటర్‌హెడ్‌లపై తీర్మానాన్ని అమోదిస్తూ మిద్దె కృష్ణను మండలి అధ్యక్షులుగా కొనసాగించాలంటూ ప్రత్యేకంగా లేఖలు రాసి, సంతకాలు చేసి ఇచ్చారు. ఈ మేరకు సోమవారం చుడిబజార్‌లోని మండలి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో 26 బస్తీల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొని, వివిధ అంశాలపై సుధీర్ఘంగా చర్చించారు. సంఘం అధ్యక్షులు, సభ్యులను సంప్రదించకుండా సంఘం కార్యాలయానికి తాళం వేయడంపట్ల తీవ్రంగా ఖండించారు. బైలాస్ ప్రకారం సంఘం కమిటీని రద్దు చేయడం, కొత్త కమిటీ వేసే అధికారం సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి మ్యాతరి ధర్మేందర్‌కు లేదని, ఆ అధికారం కేవలం అధ్యక్షులకు మాత్రమే ఉంటుందన్నారు. 26బస్తీలసంఘం అయిన అరుంధతి సేవా మండలి మా తపై కిరిటం లాంటిదని, మ్యాతరి ధర్మేందర్ సంఘానికి తాళం వేయడం అంటే మా తలపై కిరిటాన్ని కాళ్లతో తన్ని మమ్మల్ని అవమానించినట్లు భావిస్తున్నట్లు వారు చెప్పారు. వెంటనే మ్యాతరి ధర్మేందర్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సమావేశంలో తీర్మానించినట్లు వారు తెలిపారు. ఇలాంటి గూండాగిరి, ధౌర్జన్యాలకు దిగితే సంఘం సభ్యులమైన తాము ఏట్టి పరిస్థితుల్లోను ఊరుకునేదిలేదని, తగిన రీతిలో గట్టీ బుద్ధి చెబుతామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో సేవా మండలి అధ్యక్షులు మిద్దె కృష్ణ, ఉపాధ్యక్షులు దొబ్బలి వెంకటేష్, ఎం. చంద్రమోహన్, సంయుక్త కార్యదర్శి సి. రాజు, ఎస్. సంజీవ, డి. నాగేశ్వర్‌రావు, గోపి, శ్రీను, ఎస్.కుమార్, పి.వెంకటేష్, ఎం.లడ్డు, చెన్నయ్య, దానం శేఖర్, తిరుమలేష్,, డాన్ సురేష్, అనిల్, చందు, సుమన్, సురేష్, జి. వేంకటేష్, జె. ఆంజయ్య, వెంకటయ్య, నరహరితోపాటు వివిధ సంఘ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాల కోసం పార్ట్నర్ అసలు విడిభాగాల విడుదల

సోమాజిగూడ /మేజర్ న్యూస్ : భారతీయ ద్విచక్ర వాహనాల విడిభాగాల మార్కెట్‌ను బలోపేతం చేయాలనే లక్ష్యంతో పార్ట్నర్ సంస్థ అసలు విడిభాగాలు మరియు లూబ్రికెంట్లను దేశవ్యాప్తంగా విడుదల చేసింది. ఈ చర్యతో నాణ్యతలో తేడాలు, నకిలీ విడిభాగాల సమస్య, సరఫరా లోటు వంటి దీర్ఘకాల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని సంస్థ తెలిపింది.

ఇంధన ఇంజిన్‌తో నడిచే ద్విచక్ర వాహనాలతో పాటు విద్యుత్ ద్విచక్ర వాహనాలకు అవసరమైన విడిభాగాలను కూడా ఈ శ్రేణిలో అందుబాటులోకి తెచ్చింది. మెకానిక్‌లకు కేంద్రంగా రూపొందించిన పంపిణీ వ్యవస్థ ద్వారా త్వరిత లభ్యత, సరైన అమరిక, స్థిర నాణ్యతను నిర్ధారిస్తున్నట్లు పేర్కొంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా యాభైకి పైగా నగరాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తూ వేలాది మెకానిక్‌లకు సేవలు అందిస్తోంది.

ఈ అసలు విడిభాగాల శ్రేణిలో ఇంజిన్ ఆయిల్లు, ఫిల్టర్లు, బ్రేక్ భాగాలు, క్లచ్ భాగాలు, చైన్ కిట్లు, విద్యుత్ భాగాలు వంటి తరచూ అవసరమయ్యే భాగాలు ఉన్నాయి. ఇవన్నీ ప్రమాణాల ప్రకారం తయారై, మెకానిక్‌ల పరీక్షల ద్వారా ధృవీకరించబడ్డాయని సంస్థ వివరించింది.

విద్యుత్ ద్విచక్ర వాహనాల వినియోగం వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, స్వతంత్ర వర్క్‌షాప్‌లకు అవసరమైన విశ్వసనీయ విడిభాగాల లభ్యతను మెరుగుపరచడం ఈ ప్రారంభం ప్రధాన లక్ష్యమని పార్ట్నర్ తెలిపింది. భవిష్యత్తులో మరిన్ని విడిభాగాలను దశలవారీగా విడుదల చేయనున్నట్లు వెల్లడించింది..

## ఘనంగా పేదల పెన్నిధి పీజేఆర్ జయంతి వేడుకలు - పేదలకు వస్త్ర దానం, అన్నదానం





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: దివంగత నేత, పేదల పెన్నిధి పి.జనార్ధన్ రెడ్డి (పీజేఆర్) జయంతిని పురస్కరించుకుని యూసఫ్ గూడ డివిజన్ వెంకటగిరిలో జయంతి వేడుకలు మిన్నంటాయి. నాయకులు సురేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా లాగే ఈ ఏడాది కూడా ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విష్ణు వర్ధన్ రెడ్డి: ఈ కార్యక్రమానికి పీజేఆర్ తనయుడు, జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే పి. విష్ణు వర్ధన్ రెడ్డిముఖ్య అతిథిగా హాజరయ్యారు. వెంకటగిరి చౌరస్తాలోని పీజేఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన నివాళులర్పించారు. అనంతరం స్థానిక గణపతి మండపం వద్ద కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. సేవా కార్యక్రమాలు: ఈ సందర్భంగా పేద ప్రజలకు బట్టల పంపిణీ చేశారు. మధ్యాహ్నం విచ్చేసిన భక్తులకు, స్థానికులకు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణు వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పీజేఆర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సురేందర్ యాదవ్‌తో పాటు సోహైల్, హమీద్, శ్రీశైలం యాదవ్, అఫ్జల్ ఖాన్, ఇ. రవి యాదవ్, గాంధీ, ఇమ్రాన్, బసవ రావు, మహేందర్ యాదవ్, చంద్రయ్య, కైసర్ ఝా, మాధవి, శామ్యూల్, రామస్వామి, సతీష్, లైకత్ అలీ, మరియు గోపాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## తాళ్ళగడ్డలోని కబడ్డీ స్టేడియంలో స్వామి వివేకానంద కబడ్డీ టోర్నమెంట్‌ను ప్రారంభించిన దేవర వంశీ



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ప్రతి ఏటా గుడిమల్కాపూర్ తాళ్ళగడ్డలోని రాజలింగయ్య కబడ్డీ స్టేడియంలో స్వామి వివేకానంద కబడ్డీ టోర్నమెంట్‌ను నిర్వాహకులు దేవర వంశీ లాంఛనంగా కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవర వంశీ మాట్లాడుతూ తన తండ్రిగారైన స్వర్గీయ దేవర కరుణాకర్‌గారు గతంలో ప్రతి ఏటా స్వామి వివేకానంద కబడ్డీ పోటీలను నిర్వహించేవారని,నాన్న గారి అడుగుజాడల్లోనే, తానుసైతం ఏప్పటి మాదిరిగానే స్వామి వివేకానంద కబడ్డీ టోర్నమెంట్‌ను నిర్వహించి, పోటీలో గెలుపొందిన ఆటగాళ్ళకు ప్రత్యేకంగా ఘనంగా సత్కరించి,బహుమతులను అందజేస్తున్నట్లు ఆయన చెప్పారు.

## దేశాన్ని నడిపించే శక్తి యువతకు ఉంది -బిజెపి సీనియర్ లీడర్ లింగంపల్లి నర్సింగ రావు




అమీర్ పేట,మేజర్ న్యూస్:దేశాన్ని నడిపించే శక్తి యువతకు ఉందని బిజెపి సీనియర్ లీడర్ లింగంపల్లి నర్సింగ రావు అన్నారు.వివేకానంద జయంతి..జాతీయ యువజన దినోత్సవ వేడుకలను ఆయన ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు.అందులో భాగంగా సనత్ నగర్ డివిజనులోని నెహ్రూ పార్క్ వద్ద ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ముఖ్య ఆహ్వానితులుగా హాజరైన నర్సింగ రావు మాట్లాడుతూ ఇనుప కండరాలు,ఉక్కు నరాలు ఉన్న యువత దేశ భవితనే మార్చగలదని స్వామి వివేకానంద విశ్వసించారన్నారు.ధర్మం గొప్పతనాన్ని,భారత సంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటిన ఆయన బాటలో నేటి యువత నడవాలని పిలుపునిచ్చారన్నారు. భవ్యమైన భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సిర్మని నరేష్,ఆకుల మహేష్,సుధాకర్,కార్యకర్తలు తదితరులున్నారు.

## అన్ని కాలనీలలో శరవేగంగా అభివృద్ధి పనులు కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో శరవేగంగా అభివృద్ధి పనులు పూర్తి చేస్తున్నానని కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి తెలిపారు. సోమవారం వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని
పలు ప్రాంతాల్లో రూ 28 లక్షల అంచనా వ్యయంతో చేపడు తున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా కాకతీయనగర్ లో 18 లక్షల రూపాయలతో రోడ్డు పనులను, అదే విధంగా వినాయక్ నగర్ కమ్యూనిటీ హాల్ డెవలప్మెంట్ లో భాగంగా 5 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే పనులను, అలాగే రూ 5 లక్షలతో
ఆనంద్ బాగ్ కమ్యూనిటీ హాల్ పెయింటింగ్, మెష్ పనులను కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ క్యానం రాజ్యలక్ష్మి మాట్లాడుతూ కాలనీలలో ప్రజలకు అవసరమైన సదుపాయాలను కల్పిస్తున్నట్లు చెప్పారు. ఆయా పనులలో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ సాధ్య మైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్ల ను ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ నవీన్, వర్క్ ఇన్స్పెక్టర్ సాగర్, వెంకటేష్, కాలనీ ప్రెసిడెంట్ దశరత్, శ్రీనివాస్ రెడ్డి,వెంకటరమణి, వెంకటేష్, శ్రీహరి, గడప నర్సింగ్, రవి బీజేపీ నాయకులు ఓం ప్రకాష్, రాములు,మల్లేష్, సాయి సురేష్,జగదీష్, సోమనాధ్, వెంకటేష్, శృకేష్, మల్లేష్, కాలనీ ప్రెసిడెంట్ సుబ్రహ్మణ్యం, రవి, బీజేపీ నాయకులు ఓం ప్రకాష్, సాయి సురేష్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న సుదర్శన్ రెడ్డి



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 12 : ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు సందర్భంగా సామాజిక సేవ చేయాలని డిఎస్ఆర్ లైఫ్ సైన్సెస్ వ్యవస్థాపకులు డి. సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు. తన కుమారుడు డి నరసింహా రెడ్డి 12 వ పుట్టిన రోజు సంధర్భంగా దేవనార్ బ్లైండ్ స్కూల్‌ను సందర్శించి బ్లైండ్ స్కూల్ విద్యార్థులతో కలసి పుట్టిన రోజును జరుపుకున్నారు. దాదాపు 600 మంది విద్యార్థులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా స్కూల్ అభివృద్ధి కోసం లక్ష రూపాయలను విరాళం ఇచ్చారు.డి. అపర్ణ విద్యార్థులతో కలిసి విద్యార్థుల బాగోగులు తెలుసుకుని తగిన సాయం చేసి వారికి తోడుగా ఉంటామని భరోసానిచ్చారు. సమాజానికి తమవంతు ఏదో ఒక రూపంలో సాయం చేయడం ఒక బాధ్యతగా భావించాలన్నారు. తమ పరిధిలో ఎవరో ఒకరికి వీలైనంత సాయం చేస్తూ ఆదర్శంగా ఉండాలని ఆయన కోరారు.

## కూకట్‌పల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ నూతన భవనానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్‌పల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పదవి శ్రీనివాస్ రెడ్డితో కలిసి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు సులభంగా, పారదర్శకంగా సేవలు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఆధునిక వసతులతో నూతన సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ భవనం పూర్తయిన తరువాత కూకట్‌పల్లి పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల అభివృద్ధి ప్రజాసేవలో కీలకమని, మౌలిక సదుపాయాల బలోపేతంతో పరిపాలనా వ్యవస్థ మరింత సమర్థవంతంగా మారుతుందని ఎమ్మెల్యే అన్నారు.
ఈ శంకుస్థాపన కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## సంక్రాంతి సందర్భంగా నూతన దుస్తులు పంపిణీ




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరికి చెందిన సురభి వారధి ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ ఎంబీఆర్ కామేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం నిరాశ్రయులైన పిల్లలకు నూతన దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ పురస్కరించుకుని దాతలు నందిగామ ప్రసాద్, కుప్పా వెంకటేశ్వరరావు,సత్యవతి, డి. రామ్మోహన్ అందజేసిన ఆర్థిక సహాయం తో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. సుమారు రూ 8000 ఖరీదైన నూతన దుస్తులను సికింద్రాబాద్ ఆర్ పి రోడ్ లో గల ఫోరమ్ ఫర్ స్ట్రీట్ చిల్డ్రన్ ఇంచార్జ్ బిక్షపతి అద్వర్యంలో 40 మంది నిరాశ్రయు లైన పిల్లలకు పంపిణీ చేశామని తెలిపారు. ప్రతి ఇంట్లో జరిగే చిన్న చిన్న శుభ కార్యక్ర మాలకు గుర్తుగా అనాథ పిల్లలకి, వృధాశ్రమా లకి ఏదో ఒక ప్రాంతంలో వారికి సహాయ సహాకారాలు అందించడం వల్ల సంతోషకర మైన, ఆరోగ్య ప్రదమైన సమాజం ఏర్పడు తుందన్నారు. ఇలాంటి సత్కార్యాల నిర్వహ ణకు ప్రతి ఒక్కరూ స్పందించి సురభి వారధి ఫౌండేషన్ కు తమ విరాళాలను అందజే యాలని డాక్టర్ కామేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమ జి.వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

# పంచశీల స్కూల్‌లో సంక్రాంతి సంబురాలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :మూసాపేటలోని పంచశీల స్కూల్‌లో సోమవారం సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం ముగ్గుల పోటీలు నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ కార్పొరేటర్ బాబురావు, పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ వేడుకల్లో పాఠశాల కార్పొండెంట్ పంచశీల శ్రీనివాస్, బీజేపీ నాయకులు ఐలయ్య యాదవ్, సుశీల్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి



మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 12)ః స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని నెక్నాంపూర్ డివిజన్ బిజెపి కార్యాలయంలో మణికొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి పాల్గొని వివేకానంద విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని, ఆద్యాత్మికతను విశ్వవాప్తం చేసిన చైతన్య మూర్తి అని, తత్వవేత్త, యువతకు స్ఫూర్తి ప్రధాత అని ఆయన ఆశయాలతో ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిజెపి పార్టీ అధ్యక్షులు బి. రవికాంత్‌రెడ్డి, మాజీ కో అప్షన్ నెంబర్ జె.సిద్దప్ప, పాకనాటి సత్యనారాయణ, మదు ఓర్సు రాజేశ్ తోపాటు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రియాంకగాంధీ జన్మదిన వేడుకలు



రంగారెడ్డి జిల్లా, మేజర్‌న్యూస్(జనవరి 12) ః ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, వయనాడ్ పార్లమెంట్ సభ్యురాలు ప్రియాంకగాంధీ పుట్టినరోజు సందర్భంగా మీర్‌పేట్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, టీయూఎఫ్‌డీసీ కార్పోరేషన్ చైర్మన్ చల్లా నర్సింహ్మారెడ్డి ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాపాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు, ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, పీసీసీ సభ్యులు అమరేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సిద్దాల దశరాథ్, మీర్‌పేట్ మాజీ కార్పోరేటర్ కవితబాల్‌రెడ్డి, ఎస్సీసెల్ అధ్యక్షులు శ్రీనివాస్, హనుమాన్ ఆలయ డైరెక్టర్ సంతోష్, మీర్‌పేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేందర్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు పద్మ, ఆరుణదేవి, గంగమ్మ, మీర్‌పేట్ సోషల్ మీడియా కన్వీనర్ సిద్దేశ్వర్‌చారి, శేఖర్‌రెడ్డి, పరశురామ్, సుభాష్‌రెడ్డి, మురళిగౌడ్, సైదులు, యాదవ్, సుధాకర్ తదితరులు ఉన్నారు.

## తుర్కయంజాల్‌లో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జనవరి 12 ) : తుర్కయంజాల్ పరిధిలోని రాగన్నగూడ కూడలి వద్ద భారతీయ జనతా యువ మోర్చ తుర్కయంజాల్ ప్రధాన కార్యదర్శి మారగౌని విశాల్ గౌడ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ స్వామి వివేకానంద అంటే కేవలం ఒక సన్యాసి మాత్రమే కాదని ఆయన ఒక గొప్ప ఆలోచనాపరుడు, విప్లవకారుడు యువతకు మార్గదర్శి అని అన్నారు. ఈ కార్యక్రమానికి బిజెపి నాయకులు బచ్చిగళ్ళ రమేష్, పల్స శ్రవణ్ కుమార్ గౌడ్, కొండ్రు పురుషోత్తం, కొత్త రామ్ రెడ్డి, కరాడి అనిల్ కుమార్, కందాల బలదేవ్ రెడ్డి, బిక్షపతి, తుర్కయంజాల్ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహా రెడ్డి, కొలను రవీందర్ రెడ్డి, నందగిరి సురేష్ గౌడ్, ఆరని నాగరాజు, కాంచనని దాస్, శ్రీకాంత్ రెడ్డి, ధారా వెంకటేష్, ఎలిమినేటి భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముందస్తు సంక్రాంతి పండగ వేడుకలు




హయత్ నగర్, మేజర్ న్యూస్: నారాయణ స్కూల్ ఈ ఛాంప్స్ లో సోమవారం ముందఅబశ్రీశ్రీస్తు సంక్రాంతి పండగ ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేకంగా ఈ ఛాంప్స్ విభాగంలో నిర్వహించిన టీచర్స్ ట్రేనింగ్ కార్యక్రమం విజయవంతంగా జరుపుకున్నారు. ఈ సందఅబశ్రీశ్రీర్భంగా గంగిరెద్దులు, బసవన్నలు, రథం ముగ్గులు, సాంప్రదాయ నృత్యాలు, పతంగి పోటీలు, హరిదాసు వేషధారణలు, బోగి మంటలు ఆకఅబశ్రీశ్రీట్టుకున్నాయి. కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల జీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం రవీంద్రఅబశ్రీశ్రీబాబు, ఆర్ అండ్ డీ మహేశ్వరి, వివిధ శాఖల జోన్, కో ఆరినేటర్స్ దివ్య, భవాని, గాయత్రీ, ప్రిన్సిపాల్స్, వైస్ ప్రిన్సిపాల్స్, హెచ్ వోడీ లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి ఒకే ఒక్కదరఖాస్తు





ఆమనగల్లు మేజర్ న్యూస్ (జనవరి 12)పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కి ఒకే ఒక్క దరఖాస్తు వచ్చినట్లు ఎంపీడీవో కుసుమ మాధురి చెప్పారు. అందులో జీరో బిల్లు మంజూరు చేయాలని మంగళపల్లి గ్రామం నుండి ఒకే ఒక్క ఫిర్యాదు వచ్చినట్లు ఆమె వివరించారు. సమస్య పరిష్కారానికి ఫిర్యాదును సంబంధిత శాఖ అధికారులకు పంపించినట్లు వివరించారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. గ్రామాల అభివృద్ధికి సర్పంచులు పాటుపడాలి - ఎంపీడీవో కుసుమ మాధురి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని ఎంపీడీవో కుసుమ మాధురి కోరారు. సోమవారం మండలంలోని సీతారాం నగర్ తండాలో చేపడుతున్న నర్సరీ పనులను సర్పంచ్ సరిత, ఉపసర్పంచ్ దీపిక, వార్డు సభ్యులతో కలిసి నర్సరీ పనులు ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మట్టి సేకరణ, నర్సరీలో మొక్కల పెంపకం లో తగుజాగ్రత్తలు పాటించాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు అనిల్ కుమార్ ,లక్ష్మణ్, లక్ష్మి ,కావేరి, రోజ, ఫీల్డ్ అసిస్టెంట్ జైపాల్, పంచాయితీ కార్యదర్శి ప్రసాద్, నర్సరీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య పోరాట పటిమ ఆదర్శనీయం

కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 12): భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జీవితం, పోరాట పటిమ అందరికీ ఆదర్శమని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. రంగారెడ్డి జిల్లా, కందుకూరు మండలం ముచ్చర్ల లో కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం కురుమ సంఘం మండల అధ్యక్షులు అచ్చన పాండు అధ్యక్షతన నిర్వహించిన సభలో దత్తాత్రేయ, ముఖ్య అతిథులు పాల్గొని మాట్లాడుతూ.... తొలిదశ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కొమురయ్య తన ప్రాణాన్ని పణంగా పెట్టి పోరాడారని కొనియాడారు. అమర వీరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కొమురయ్య అమరత్వం అందించిన స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. కురుమలు రాజకీయ ఆర్థిక రంగంలో రాణించాలని సూచించారు. యువకులు ఉన్నతమైన చదువులు చదివి ఉద్యోగాలు సాధించాలని పేర్కొన్నారు కార్యక్రమంలో రాష్ట్ర కురుమ సంఘం నాయకులు క్యామ మల్లేష్, జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు సిద్దాల దశరథ, రాష్ట్ర నాయకులు సదానందం, నియోజకవర్గ కార్యదర్శి ఎగ్గిడి సత్తయ్య, మండల ప్రధాన కార్యదర్శి సిద్దాల శ్రీను, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుడు అంబాల రాజేశ్వర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బీజేపీ నాయకుడు అంబాల రాజు ఆధ్వర్యంలో సీతాఫలమండి డివిజన్ లో మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, జిల్లా ఉపాధ్యక్షులు కనకట్ల హరి, రాచమల్ల కృష్ణమూర్తి, అజయ్ నాయుడు, మేకల కీర్తి హర్ష కిరణ్, డివిజన్ అధ్యక్షులు ఇ.వి. నరేష్, సీనియర్ నాయకులు అంబా రాజేశ్వర్ రావు, నీలి శ్రీనివాస్, సతీష్ రాజ్, మల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి సతీమణి ఆకస్మిక మరణం



అమీర్ పేట,మేజర్ న్యూస్:మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య ఇంట విషాదం నెలకొంది.ఆయన సతీమణి శివలక్ష్మి ఆకస్మిక మరణం వారి బంధుమిత్రుల్లో తీవ్ర విషాదాన్ని కలిగించింది.విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, సనత్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సోమవారం అమీర్ పేటలోని వారి నివాసానికి వెళ్లారు.రోశయ్య సతీమణి పార్థివ దేహానికి పూలను వేసి నివాళి అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.వారి కుటుంబానికి ధైర్యాన్ని ఇవ్వాలని దైవాన్ని ప్రార్థించారు.ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ అమీర్ పేట డివిజన్ అధ్యక్షుడు హన్మంత రావు,నాయకులు అశోక్ యాదవ్,ప్రవీణ్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి,పీయూష్ గుప్తా,ఉత్తమ్ సింగ్ తదితరులున్నారు.

## ఘనంగా వివేకానంద జయంతి




హయత్ నగర్, మేజర్ న్యూస్: స్వామి వివేకానంద జయంతిని నాగోల్ డివిజన్ పరిధిలోని శ్రీ సాయి నగర్ కాలనీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కాలనీలోని యూత్ అంతా ర్యాలీ నిర్వహించారు కమ్యూనిటీ హాల్లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వక్త డాక్టర్ జె ఎస్ ప్రసాద్, నాగోల్ సీఐ మక్బూల్ జానీ హాజరై సందేశాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ కార్యవర్గం, యువత తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణాలు పరిశీలన



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ లో కొనసాగుతున్న సిసి రోడ్ల నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు నాణ్యతతో చేపట్టాలని, సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ లు దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ మల్లికార్జున్, వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్, బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎర్రవెలి సత్యనారాయణ, నాయకులు అరుణ్, బీజేవైఎం నాయకులు ఎర్ర ప్రేమ్, బీజేవైఎం అధ్యక్షులు అఖిలేష్, భరత్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.